# ఢీకొన్న ఆర్టిసి బస్సులు

◆ఎమ్మెల్సీ ఎన్నికల బ్యాలెట్ బాక్సులు అప్పగించి వస్తున్న క్రమంలో ప్రమాదం
◆ఎన్నికల సిబ్బందికి గాయాలు... ఆస్పత్రికి తరలింపు

**చురకలు విలేకరి, కొడిమ్యాల, ఫిబ్రవరి 28 :** జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం నమిలికొండ గ్రామ శివారులో శుక్రవారం తెల్లవారుజామున రెండు ఆర్టిసి బస్సులు ఢీకొన్నాయి. ఢీకొన్న ఆర్టిసి బస్సుల్లో నిర్మల్ జిల్లాకు చెందిన ఎమ్మెల్సీ ఎన్నికల విధులు నిర్వ ర్తించిన సిబ్బంది ఉన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ పూర్తి అయిన తర్వాత బ్యాలెట్ బాక్సులను అప్పగించి వస్తున్న క్రమంలో నమిలికొండ గ్రామ శివారులోని




రైల్వే ట్రాక్ వద్ద ఎన్నికల సిబ్బంది ప్రయాణిస్తున్న బస్సు ముందు ఉన్న బస్సును వెనుక నుండి ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో డ్రైవర్తో పాటు పలువురు సిబ్బంది గాయాలు కాగా వారిని కరీంనగర్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

19వ వసంతంలోకి
చురకలు
కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల
శనివారం 01 మార్చి 2025 పేజీలు : 8

## మహిళల కోసం ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు చేస్తాం




**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఫిబ్రవరి 28 :** ప్రతి నియోజకవర్గంలో మహిళల కోసం ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు చేస్తామని రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు.లక్డీకాపూల్ రెడ్ హిల్స్ లోని ఫెడరేషన్ ఆఫ్ తెలంగాణ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ(ఎఫ్ టీసీసీఐ) భవన్ లో శుక్రవారం ఎస్సీ, ఎస్టీ శాసనసభ్యులు, తెలంగాణ అసోసియేషన్ ఆఫ్ ఎస్సీ, ఎస్టీ ఎంటర్ ప్రైజెస్ సంయుక్తాధ్వర్యంలో నిర్వహించిన "రౌండ్ టేబుల్ కాన్ఫరెన్స్ ఆన్ ఎంఎస్ఎంఈ(ఎంఎస్ఎంఈ) 2024: ఎ టోకెన్ ఆఫ్ గ్రాటిట్యూడ్ టూ గవర్నమెంట్ ఆఫ్ తెలంగాణ" కు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ...ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో 'మినీ ఇండస్ట్రియల్ పార్క్'ను మహిళల కోసం అభివృద్ధి చేస్తాం. ఈ పార్కుల్లో ఎస్సీ,ఎస్టీమహిళా పారిశ్రామికవేత్తలకు 10 శాతం ప్రత్యేకంగా కేటాయిస్తాం అన్నారలి ఎస్సీ, ఎస్టీలు ఎదిగితేనే ఈ సమాజం అభివృద్ధి చెందుతుంది. చేవెళ్ల డిక్లరేషన్ లో దళితులకిచ్చిన 2లో

## లక్ష్యానికి అనుగుణంగా వస్త్ర ఉత్పత్తి చేయాలి

◆హ్యాండ్లూమ్స్ టెక్స్టైల్స్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజా రామయ్యార్
◆వివిధ శాఖల ప్రభుత్వ ఆర్డర్లు, ప్రొడక్షన్ పై సమీక్ష
◆హాజరైన జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట ఫిబ్రవరి 28 :** సిరిసిల్ల వస్త్ర పరిశ్రమకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఆర్డర్ ప్రకారం లక్ష్యానికి అనుగుణంగా వస్త్రం ఉత్పత్తి చేయాలని హ్యాండ్లూమ్స్ టెక్స్టైల్స్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజా రామయ్యార్ సూచించారు. సిరిసిల్లలోని వస్త్ర పరిశ్రమకు చెందిన యజమానులు, ఆసాములు, కార్మికులు, టెక్స్టైల్ పార్క్ పరిశ్రమల యజమానుల తో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో శుక్రవారం హ్యాండ్లూమ్స్ టెక్స్టైల్స్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ముందుగా సిరిసిల్ల వస్త్ర పరిశ్రమకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఆర్డర్ల వివరాలను వెల్లడించారు. ఇప్పటిదాకా ఎంత ఉత్పత్తి చేశారో ఆరా తీశారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంక్షేమ శాఖలు, సమగ్ర శిక్ష అభియాన్, మహిళా శక్తి చీరల ఆర్డర్లపై సమీక్షించారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఆయా శాఖలకు ఆయా శాఖల నుంచి సిరిసిల్ల వాసన పరిశ్రమకు అందించిన ఆర్డర్లలో 50 శాతం మార్చి 15వ తేదీలోగా అందజేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయా వస్త్రాల ఉత్పత్తిలో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా? అని అడిగి తెలుసుకున్నారు. గతంలో తాము ఉత్పత్తి చేసిన వస్త్రాలకు సంబంధించిన బిల్లులు చెల్లించాలని, సెస్ విద్యుత్తు బ్యాక్ బిల్లింగ్ సమస్య పరిష్కరించాలని, యంత్రాల కొనుగోలు తదితర అంశాలకు సహాయం అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా హ్యాండ్లూమ్స్ టెక్స్టైల్స్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజా రామయ్యార్ మాట్లాడుతూ జిల్లాలోని యజమానులు, ఆసాములు, కార్మికుల్లో అర్హులైన వారందరికీ బ్యాంకుల నుంచి రుణాలు అందజేసే ప్రక్రియ ప్రారంభమైందని తెలిపారు. వివిధ శాఖలకు సంబంధించిన బకాయిలను త్వరలోనే అందజేస్తామని ప్రకటించారు. విద్యుత్ బ్యాక్ బిల్లింగ్ అంశాన్ని రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని స్పష్టం చేశారు. సిరిసిల్ల వస్త్ర పరిశ్రమకు ఆరు నెలల పాటు ఉపాధి కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. దీనికి అనుగుణంగా సిరిసిల్లలోని పరిశ్రమ బాధ్యులు ప్రణాళిక ప్రకారం ఉత్పత్తి చేయాలని, మిగతా రోజుల్లో ప్రైవేట్ మార్కెట్ నుంచి ఆర్డర్లు పొందేలా సిద్ధం కావాలని సూచించారు. మార్కెట్ 2లో

## నిఘా నీడలో అంబేద్కర్ ఇండోర్ స్టేడియం

◆భద్రపరిచిన బ్యాలెట్ బాక్సులు
◆కౌంటింగ్ ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్



**చురకలు ప్రతినిధి కరీంనగర్ ఫిబ్రవరి 28 :** కరీంనగర్ అంబేద్కర్ స్టేడియంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారి కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, ఎన్నికల పరిశీలకులు బెన్హర్ మహేష్ దత్ ఎక్క, బుద్ధ ప్రకాష్ జ్యోతి, అడిషనల్ కలెక్టర్లు ప్రఫుల్ దేశాయ్, లక్ష్మీ కిరణ్, ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్ ఆధ్వర్యంలో ఎన్నికల బ్యాలెట్ బాక్సులు ఉంచిన స్ట్రాంగ్ రూమ్‌లకు శుక్రవారం తెల్లవారుజామున సీళ్లు వేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ.. గురువారం రాత్రి నుండి బ్యాలెట్ బాక్సులు రావడం మొదలైందని...శుక్రవారం తెల్లవారుజాము వరకు వివిధ జిల్లా ల కు సంబందించిన మొత్తం బ్యాలెట్ బాక్సులు స్ట్రాంగ్ రూముకు చేర్చామని అన్నారు. ఎన్నికల అధికారుల కృషి, వివిధ రాజకీయ పార్టీలు, అభ్యర్థుల సహకారంతో ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయని తెలిపారు. మార్చ్ 3 నుండి జరిగే కౌంటింగ్ ప్రక్రియ సైతం సజావుగా సాగేందుకు అందరూ సహకరించాలని కోరారు. గ్రాడ్యుయేట్, పట్టభద్రుల బ్యాలెట్ బాక్స్ లను వేర్వేరుగా భద్రపరిచడం జరిగిందని అన్నారు. పోలింగ్ స్టేషన్ ల వారీగా లెక్కింపు ఉంటుందని తెలిపారు. మార్చి 8 వరకు ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో 2లో

## జర్నలిస్టులకు ప్రమాద బీమా కల్పించడం సంతోషకరం

◆జగిత్యాల జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్



**చురకలు విలేకరి, జగిత్యాల, ఫిబ్రవరి 28 :** జర్నలిస్టులపై దాడులకు సంబంధించిన కమిటీని పునరుద్ధరించాలి అని తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్స్ యూనియన్ ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ సత్య ప్రసాద్ కు వినతి పత్రం అందజేశారు. తెలంగాణ స్టేట్ జర్నలిస్టు యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు పురుషోత్తం నారగౌని ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్ ఆధ్వర్యంలో యూనియన్ అందజేస్తున్న ఉచిత ప్రమాద బీమా పత్రాలను సభ్యులకు శుక్రవారం కలెక్టర్ అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ మాట్లాడుతూ జర్నలిస్టులకు టి.ఎస్.జే.యు ఇస్తున్న 5 లక్షల వ్యక్తిగత ప్రమాద బీమా ఇవ్వడం ఆ సంతోషకరమన్నారు. విధి నిర్వహణ లో భాగంగా ఎంతో మంది జర్నలిస్టులు ప్రమాదాలకు గురై ఇబ్బందులు పడుతుంటారని,ఆ సమయంలో వీరికి ప్రమాద బీమా ఎంతగానో ఉపయోగ పడుతుందన్నారు. టీ.ఎస్.జే.యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్ మాట్లాడుతూ జర్నలిస్టులకు గల సమస్యలను మరియు ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో జర్నలిస్టులకు మొదట ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ ని కోరారు. ఈ కార్యక్రమంలో టీఎస్ జేయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్,రాష్ట్రా ఆర్గనైజింగ్ సెక్రటరీ 2లో

## పోషకాహారంతో సంపూర్ణ ఆరోగ్యం

**-డీఆర్డీవో పీడీ రఘువరన్**



**చురకలు విలేకరి, మల్లాపూర్, ఫిబ్రవరి 28 :** నిత్యం పోషకాహారం తీసుకోవడం వల్ల సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటామని డీఆర్డీవో పీడీ రఘువరన్ అన్నారు. శుక్రవారం మండలంలోని గ్రామ సమాఖ్య ఆరోగ్య కమిటీ సభ్యులకు పౌష్టికాహారంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డీఆర్డీవో పీడీ మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యం, పోషకాలు నష్టపోకుండా వంట చేసే పద్దతులు, పిల్లలు పోషణ, రక్తహీనత తదితర అంశాలపై అవగాహన కల్పించారు. మార్చి నెల నుంచి స్వయం సహాయక సంఘాల రెండవ సమావేశం నిర్వహించి సంఘ సభ్యులు ఆరోగ్యంపై అవగాహన కల్పించాలని అదే విధంగా. 1000రోజుల ప్రణాళిక, పిల్లల పోషణకు పాటించే పద్దతి స్త్రీలు చేతుల పరిశుభ్రత, శుభ్రమైన సమతుల్యమైన ఆహారం చెత్త నివారణ, పర్యావరణ పారిశుద్ధ్యం పై అవగాహన తప్పనిసరిగా ఉండాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఎం దేవరాజ్, సిసిలు రమేశ్, లక్ష్మిరాజం, స్రవంతి, మండల సమాఖ్య సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సైన్స్ దినోత్సవ వేడుకలు




**చురకలు విలేకరి, జగిత్యాల, ఫిబ్రవరి 28 :** జగిత్యాల పట్టణంలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల జంతు శా, వృక్షశా విభాగాల ఆధ్వర్యంలో ఓపెన్ డే కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా నాన్ సైన్స్ విభాగం విద్యార్థులకు ల్యాబ్ల లలోని స్పెసిమెన్ లు,వివిధ మోడల్స్,ల్యాబ్ ఆపరేటర్స్ తదితర వాటిని ప్రదర్శించి విజ్ఞానం సూత్రాలను వివరించారు. కెమిస్ట్రీ విభాగం ఆధ్వర్యంలో క్విజ్ నిర్వహించి విజేతలను అభినందించారు. అనంతరం ఇంచార్జి ప్రిన్సిపాల్ జి.చంద్రయ్య మాట్లాడుతూ విద్యార్థులకు రామన్ ఎఫెక్ట్ గురించి వివరిస్తూ,సైంటిఫిక్ టెంపర్ పెంపొందించుకోవాలని, అలాగే నేడు వేగంగా అభివృద్ధి జరుగుతున్న వైజ్ఞానిక ప్రగతిని తెలుసుకోవాలని వివరించారు.ఈ కార్యక్రమంలో నీరజ, వాసవి, సుజాత, శ్రీలత, సత్యం,నరేష్, లక్ష్మణ్, గీత, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## నిఘా నీడలో అంబేద్కర్ ఇండోర్ స్టేడియం




**మొదటి పేజీ తరువాయి...** ఉంటుందని పేర్కొన్నారు. స్ట్రాంగ్ రూము వద్ద భారీ బందోబస్తు ఏర్పాటు చేశామని అన్నారు . జిల్లా యంత్రాంగం స్ట్రాంగ్ రూమ్ ల వద్ద వద్ద ఫైర్ సేఫ్టీ జాగ్రత్తలను తీసుకుందని, ప్రతీ రోజు ఎన్నికల అధికారులు వీటిని పర్యవేక్షస్తారని అన్నారు. అంబేద్కర్ స్టేడియం వద్ద మూడంచెల భద్రత ఏర్పాటు చేశామని తెలిపారు.రౌండ్ ది క్లాక్ సీసీ కెమెరాలతో నిఘా ఉంటుందని కలెక్టర్ తెలిపారు.

## జర్నలిస్టులకు ప్రమాద బీమా కల్పించడం సంతోషకరం

**మొదటి పేజీ తరువాయి...**అవునూరి సంపత్, కోరుట్ల నియోజకవర్గ కమిటీ గౌరవ అధ్యక్షులు దీకొండ మురళి, అధ్యక్షులు జోరిగే శ్రీనివాస్, ఉపాధ్యక్షులు పఠాన్ ఫిరోజ్ ఖాన్, కోశాధికారి ఓంకారి శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శి కోయాల్కర్ నరేష్, ఆర్గనైజింగ్ సెక్రటరీ బోద దివాకర్, మీడియా ఇంచార్జి నన్నాపురజ్ రవిరాజ్, ఈసీ మెంబర్లు పండిత్ రాజేందర్, సయ్యద్ ఫిరోజ్,గట్ల శ్రీనివాస్,దూది గణేష్, సభ్యులు మద్దెనపల్లి నాగేష్, బెజ్జరాపు శ్రీకాంత్, దగ్గుల అశోక్, బెజ్జరాపు శ్రీనివాస్, చొక్కాల రవీందర్, సుద్దాల హరీష్, వెంకటరమణ, గుండవేణి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళల కోసం ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు చేస్తాం

**మొదటి పేజీ తరువాయి...** ప్రతి హామీని సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వం లోని ప్రజా ప్రభుత్వం కచ్చితంగా నెరవేరుస్తుంది. కాంగ్రెస్ అంటేనే దళితులు.. దళితులు అంటేనే కాంగ్రెస్. దళితుల అభివృద్ధికి చిత్తశుద్దితో కృషి చేసే పార్టీ కాంగ్రెస్ పార్టీ మాత్రమే అన్నారు. ఓవైపు రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని గాడిలో పెడుతూనే.. మరోవైపు సంక్షే మం,అభివృద్ధిపై దృష్టి సారించాం. 2017 నుంచి సబ్సిడీల కింద పారి శ్రామికవేత్తలకు అందాల్సిన బకాయిలు రూ.4500 కోట్లకు పైగా ఉన్నాయి. వీటిలో రూ.2200 కోట్లు ఎస్సీ, ఎస్టీ పారిశ్రామికవేత్తలకే రావాలి మేం అధికారంలోకి రాగానే ఈ బకాయిల చెల్లింపుపై దృష్టి సారించాం. వచ్చే నెల(మార్చి) చివరి నాటికి రూ.300 కోట్లు చెల్లిస్తాం అన్నారు.లి దేశంలో ఎక్కువ మంది కార్మికులు ఎంఎస్ఎంఈ రంగంలోనే ఉపాధి పొందుతున్నారు.కానీ.. దురదృష్టవశాత్తు ఇప్పటీ వరకూ ఎంఎస్ఎంఈలకు ప్రత్యేకంగా పాలసీ అంటూ ఏదీ లేదు. రాహుల్ గాంధీ సూచనల మేరకు మేం ప్రత్యేకంగా పాలసీని తీసుకొచ్చాం. క్షేత్రస్థాయిలో శాస్త్రీయంగా అధ్యయనం చేసి.. నిపుణులను భాగస్వామ్యం చేసి అత్యంత ప్రతిష్ఠాత్మకంగా ఈ పాలసీని రూపొందించాం అని స్పష్టం చేశారు. ఎస్సీ, ఎస్టీ పారిశ్రామికవేత్తల కోరిక మేరకు.. వారికి మరింత ప్రయోజనం చేకూరేలా ఈ పాలసీ ఆపరేషనల్ గైడ్ లైన్స్ ను తయారు చేస్తాం అన్నారు. ప్రొక్యూర్ మెంట్, కాంట్రాక్టుల్లో ఎస్సీ, ఎస్టీలకు ప్రాధాన్యం కల్పించేందుకు కృషి చేస్తాం. శాస్త్రీయంగా అధ్యయనం చేసి ప్రత్యేక పాలసీలను తీసుకొస్తాం. ఎస్సీ, ఎస్టీ పారిశ్రామికవేత్తలకు ప్రభుత్వం తరఫున అన్ని రకాలుగా అండగా ఉంటాం. పరిశ్రమల స్థాపనలో వారికి ఎదురవుతున్న ఇబ్బందులను పరిష్కరిస్తాం. స్కిల్ సెంటర్లను ఏర్పాటు చేసి పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యమున్న మానవ వనరులను అందిస్తాం. కొత్త ఆలోచనలతో ముందుకొచ్చే వారికి ప్రభుత్వం అండగా ఉంటుంది అన్నారు. బ్యాంక్ ల నుంచి రుణాలు పొందటంలో ఔత్సాహిక ఎస్సీ, ఎస్టీ పారిశ్రామికవేత్తలకు ఎదురవుతున్న ఇబ్బందులను పరిష్కరిస్తాం. కుటీర పరిశ్రమలకు అండగా నిలుస్తాం అన్నారు. వాటిని ప్రోత్సహించేందుకు చర్యలు తీసుకుంటాం స్పష్టం చేశారు ఈ ఏడాది ఏప్రిల్ మొదటి వారంలో ఎస్సీ, ఎస్టీ ఎమ్మెల్యేలు, పారిశ్రామిక వేత్తలు, అధికారులతో కూడిన ప్రత్యేక బృందం తమిళనాడు, కర్ణాటకలో క్షేత్రస్థాయిలో పర్యటిస్తుంది. ఆయా ప్రభుత్వాలు దళిత పారిశ్రామికవేత్తలకు అందిస్తున్న ప్రోత్సాహకాలపై ప్రత్యేకంగా అధ్యయనం చేస్తుంది. ఆ నివేదిక ఆధారంగా రాష్ట్ర ప్రభుత్వం దళిత పారిశ్రామికవేత్తలకు మరింత ప్రయోజనం కలిగేలా చర్యలు తీసుకుంటుంది అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఎమ్మెల్యేలు వివేక్ వెంకటస్వామి, గడ్డం వినోద్, కడియం శ్రీహరి, రాంచందర్ నాయక్, మందుల సామెల్, వెడ్మ భొజ్జు, నాగరాజు, ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్యానికి అనుగుణంగా వస్త్ర ఉత్పత్తి చేయాలి

**మొదటి పేజీ తరువాయి...** అనుగుణంగా సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. పరిశ్రమకు సంబంధించి వివిధ సమస్యలపై చేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఇటీవల సమీక్షించారని గుర్తు చేశారు. వస్త్ర పరిశ్రమ బాధ్యుల కు ఏమైనా ఇబ్బందులు ఉంటే రాత పూర్వకంగా తమ దృష్టికి తీసుకు రావాలని సూచించారు.వాటిని త్వరితగతిన పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు. వస్త్ర పరిశ్రమ బాధ్యులు ఆయా శాఖల ఆర్డర్లు తీసుకుని పూర్తి చేసి అందజే యాలని ఆదేశించారు. దీంతో ఇంకా ఆర్డర్లు వచ్చే అవకాశం ఉంటుందని వివరించారు. ఆలస్యం అయితే పరిశ్రమపై ప్రభావం పడుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన యార్న్ బ్యాంక్ నుంచి ముడి సరుకు పంపిణీ లో ఇబ్బందులు త్వరలోనే అన్ని పరిష్క రిస్తామని తెలిపారు.ఈ సమావేశంలో జీఎం టీ.జీ.ఎస్.కో రఘునందన్, ఏ.డి టీ.జీ.ఎస్.కో సందీప్ జోషి గౌతమ్, ఏ.డి. హ్యాండ్లూమ్స్ అండ్ టెక్స్టైల్ సాగర్ ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సాఫ్ట్ వెర్ కంపెనీలు, పరిశ్రమల్లో ఎస్సి,ఎస్టీలకు ఉద్యోగ ఉపాధి కల్పించాలి

**-ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి**




**చురకలు, విలేఖరి, వెల్గటూర్, ఫిబ్రవరి 28 :**

రాష్ట్రంలో ఏర్పాటు చేసే సాఫ్ట్ వేర్ కంపెనీలు, పరిశ్రమల్లో ప్రభు త్వ నిబంధనల కనుగుణంగా ఎస్ సి, ఎస్ టి లకు ఉద్యోగ ఉపాధి కల్పించేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మన్ కుమార్ కోరారు.హైదరాబాద్ రెడ్ హిల్స్ ఎఫ్టిసిసిఐ జే ఎస్ కృష్ణమూర్తి హల్ లో శుక్రవారం ఎస్సి,ఎస్టీ ఎం ఎస్ ఎం ఈ పాల సి -2024 పైన జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో రాష్ట్ర ఐటి పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు తో కలిసి అడ్లూరి పాల్గొని మాట్లాడారు. ఏదైనా చిన్న,మధ్యతరహ పరిశ్రమ పెట్టాలనుకుంటే వాటికి అవసర మైన ఋణ మంజూరు పై జిల్లా కలెక్టర్ ను అడిగినప్పుడుఆయా గ్రామ,మండల స్థాయిబ్యాంకులు ఎంపిడిఓల ద్వారా గ్రామసభలు నిర్వహించి ఇచ్చిన నివేదికఆధా రంగా రుణాలు ఇవ్వడం జరుగు తుందని చెప్పడం జరుగుతుంద ని,తాను జడ్పీ చైర్మన్ గా,ఎస్సి కార్పేషన్ చైర్మన్ గా ఉన్నప్పుడు బ్యాంకర్లను ఒప్పించాలని అధికా రులు చెప్పేదని, ఇలాకాకుండా ఎవరైనా ఒక పరిశ్రమ పెట్టాలను కుంటే దానికి సంబంధించి పూర్తి బాధ్యతలను జిల్లా కలెక్టర్ అప్ప జెప్పలని కోరారు.దానికి అవస రమైన సహకారం ప్రభుత్వం అందించే విధంగా చర్యలు తీసుకోవాలని,మంత్రి శ్రీధర్‌బాబుచాల అనుభవజ్ఞులని, దీనిపై పూర్తి స్థాయిలో ఆయనకు అవగాహన ఉందని అడ్లూరి పేర్కొన్నారు.అదే విధంగా ఎస్సి,ఎస్టీలకు చెందవలసిన భూములు గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయంలో వారికి చెందకుండా చేశారని దీనిపై మంత్రి దృష్టి సారించాలని, రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి ఇప్పటి వరకు 56 వేల ఉద్యోగాలు ఇవ్వడం జరిగిందని, రాష్ట్రంలో ఏర్పాటు చేసే ప్రతి సాఫ్ట్ వెర్ కంపెనీ, ఇండస్ట్రీలో మా ఎస్సి,ఎస్టీ లకు ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా అవకా శాలు కల్పించాలని, ధర్మపురి నియోజకవర్గంలో కరీంనగర్ నుండి మంచిర్యాల వెళ్ళే దారిలో రాజీవ్ రహదారి పక్కన సుమారు 2వందల ఎకరాల ప్రభుత్వ భూమి ఉందని, నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించే విధంగా ఇండస్ట్రీనీ ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ విప్ అడ్లూరి కోరారు.

# పార్టీ ఆదేశాలకు అనుగుణంగా పనిచేస్తాం

**-జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, ప్రభుత్వ విప్ అడ్లూరి**

**చురకలు, విలేఖరి, వెల్గటూర్, ఫిబ్రవరి 28 :** పార్టీ ఆదేశానుసారం పార్టీ అభివృద్ధికోసం నిరంతరం కృషి చేస్తామని జగిత్యాల జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మన్ కుమార్ స్పష్టం చేశారు. హైదరా బాద్ లో శుక్రవారం జరిగిన కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి కార్యవర్గ సమావేశం లో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రపంచ మేధావి రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా అవహేళనగా మాట్లాడిన సందర్భంగా జైబాపు జై భీమ్ జై సమ్మిదాన్ అనే నినాదంతో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొనే అవకాశం కల్పించినం దుకు ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి మంత్రివర్గానికి ఆయన ధన్యవా దాలు తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడడానికి కారణం



డాక్టర్ బి.ఆర్ అంబేద్కరేనని ఆయన రాజ్యాంగంలో పొందు పరిచిన అంశం వల్లనే నేడు తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్ప డిందని,ఎలాంటి గొప్ప మహనీ యుని అవమానపరిచినఅమిత్ షా ను భర్తరఫ్ చేయాలన్నారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా పార్టీ ఇచ్చిన ప్రతి ఆదేశాలకు అనుగుణంగా పార్టీ అభివృద్ధి కోసం కృషిచేయడం జరుగుతుం దని అడ్లూరి తెలిపారు.

# విద్యార్థులు శాస్త్రవేత్తలుగా ఎదగడానికి సైన్స్ ఫెయిర్‌లు దోహదపడతాయి

**- నిత్యసాయి చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ చిట్నేని రఘు**



**చురకలు ప్రతినిధి కోరుట్ల ఫిబ్రవరి, 28 :** విద్యార్థులు భవిష్యత్ తరాలకు చెందిన శాస్త్రవేత్తలుగా ఎదగడానికి సైన్స్ ఫెయిర్‌లు ఎంతగానో దోహదపడతాయని నిత్యసాయి చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు, బీజేపీ సీనియర్ నేత ప్రముఖ వైద్యులు చిట్నేని రఘు పేర్కొన్నారు. జగిత్యాల జిల్లా మెట్ పల్లి పట్టణంలోని నిఖిల్ భరత్ కాన్వెంట్ హైస్కూల్ లో శుక్రవారం నేషనల్ సైన్స్ డే సందర్భంగా పాఠశాల ఆధ్వర్యంలో విద్యార్థులు ఏర్పాటు చేసిన సైన్స్ ఎక్స్ పో కార్యక్రమానికి ఆయన విశిష్ట అతిథిగా హాజరయ్యారు. విద్యార్థులు రూపొందించిన పలు సైన్స్ ప్రదర్శనలను తిలకించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ విధమైన సైన్స్ ఫెయిర్ కార్యక్రమాన్ని నిర్వహించడం అనేది చాలా గొప్ప విషయం అన్నారు. ఇందులో దాదాపు 1000కి పైగా ప్రాజెక్టులు నిర్వహించడం అభినందనీయమన్నారు.ఈ ఆధునిక కాలంలో వినూత్న ఆలోచనలతో ముందుకు వచ్చే విద్యార్థులను పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు మరింత ప్రోత్సహించాలని కోరారు. సైన్స్ ఎంతో అభివృద్ధి చెందిన ఈ రోజుల్లో ప్రజలు మిడిమిడి నమ్మకాలను నమ్మకుండా నిరోధించడంలో ఇలాంటి సైన్స్ ఫెయిర్ కార్యక్రమాలు కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. అదే విధంగా నిఖిల్ భరత్ కాన్వెంట్ హైస్కూల్ యాజమాన్యం 25 సంవత్సరాలుగా ఇక్కడి విద్యార్థులకు నాణ్యమైన విద్య బోధనను అందిస్తున్నారన్నారు. జగిత్యాల జిల్లాలోనే నెంబర్ వన్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలగా గుర్తింపు పొంది ఎంతోమంది విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటను వేసిందన్నారు. ఇప్పటివరకు సుమారు రెండు వేలకు పైగా విద్యార్థులు ఈ పాఠశాలలో విద్యను అభ్యసించడం విశేషమని, ఇక్కడ చదువుకున్న వారిలో సుమారుగా 85 మంది విద్యార్థులు వైద్య వృత్తిలో, 100 వందమంది విద్యార్థులు ఇంజనీర్లుగా సేవలు అందిస్తూ ఉండడం అభినందనీయమన్నారు. ఐఏఎస్, ఐపీఎస్ లో కూడా ఇక్కడ చదువుకున్న విద్యార్థులు ఎంపికవడం చాలా గొప్ప విషయమని, సోషల్ వెల్ఫేర్ జిల్లా అధికారిగా మరో విద్యార్థి పనిచేస్తుండడం విశేషమని అన్నారు. అంతే కాకుండా అమెరికా,లండన్, జర్మనీ లాంటి దేశాల్లో సైతం ఇక్కడి విద్యార్థులు వివిధ విభాగాల్లో పనిచేస్తుండడం హర్షణీయమన్నారు. ఇప్పటివరకు పాఠశాలలో 100% ఉత్తీర్ణత సాధించడం పాఠశాల యొక్క గుర్తింపును రెట్టింపు చేస్తుందని, భవిష్యత్తులో మరింతమంది విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని కోరారు. కాగా విద్యార్థుల ప్రతిభను గుర్తించేందుకు ఈ సైన్స్ ఫెయిర్ ఉపయోగపడుతుందన్నారు. సైన్స్ ఫేయిర్ ద్వారా విద్యార్థుల క్రియేటివిటీ వెలికి వస్తుందన్నారు. విద్యార్థులకు ఉపాధ్యాయులు బోధించిన పాఠ్యాంశాలపై నైపుణ్యాన్ని వెలికి తీయడమే లక్ష్యంగా పని చేయాలని, ప్రతి విద్యార్థి ప్రత్యేక శ్రద్ధ వహించి నాణ్యమైన విద్యను అందించాలన్నారు. విద్యార్థుల ప్రతిభను గుర్తించడం గురువుల బాధ్యత అని, విద్యార్థులు ఇక్కడే కాకుండా జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో కూడా సైన్స్ ఫెయిర్ ప్రదర్శనలో ఉత్తమ ప్రతిభ కనబరచాలని ఆశాభావం వ్యక్తం చేశారు. విద్యార్థులు ఇప్పటి నుంచే జీవితంలో పెద్ద పెద్ద గోల్స్ క్రియేట్ చేసుకుని వాటిని సాధించే దిశగా కృషి చేయాలన్నారు. ఇప్పుడు కష్టపడి, ఇష్టపడి చదువుకుంటేనే భవిష్యత్తు బంగారు బాటవుతుందని, 25 సంవత్సరాలు ఇష్టపడి చదివితే మిగతా 75 సంవత్సరాలు మంచి జీవితాన్ని పొందవచ్చన్నారు. ఇతర రంగాల్లో విజయం సాధించిన వారిని విద్యార్థులు స్ఫూర్తిగా తీసుకొని కష్టపడి చదివితే అనుకున్న లక్ష్యాలను ఈజీగా సాధించవచ్చన్నారు. అనంతరం పాఠశాల నిర్వాహకులను నిత్యసాయి చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ చిట్నేని రఘునీ ఘనంగా సన్మానించారు . శాలువా కప్పి సత్కరించారు. కాగా ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా హాజరైన నిత్యసాయి చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ చిట్నేని రఘు ని పాఠశాల యాజమాన్యం ఘనంగా సన్మానించారు. శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, పాఠశాల వ్యవస్థాపకులు, మండల విద్యాధికారి మేకల చంద్ర శేఖర్, ప్రధానోపాధ్యాయులు వీ.బీ మహర్షి, మాజీ ఎంపీపీ మారు సాయిరెడ్డి, న్యాయవాది ఆకుల ప్రవీణ్, నాయకులు జియా హుల్ హక్, మార్గం హన్మాండ్లు, అంగడి పురుషోత్తం, బర్ల రమేష్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు, సిబ్బంది పాల్గొన్నారు.

# క్యాన్సర్ బాధితుడికి 1.63 లక్షల విరాళాలు



**రామ కిష్టయ్య సంగన భట్ల**

క్యాన్సర్ వ్యాధి సోకిన ఓ బాధితుడికి ఫేస్ బుక్ మిత్రులు రూ. 1.63 లక్షలు విరాళాలు అందించి అండగా నిలిచి తమ ఔదార్యం చాటారు. ధర్మపురి మండల కేంద్రానికి చెందిన నరెందుల దామోదర్ ఓ కూరగాయల షాపులో పనిచేస్తూ , పేదరికంతో కుటుంబాన్ని పోషిస్తున్నాడు.క్యాన్సర్ వ్యాధి సోకడంతో కుటుంబం ఖర్చులతో పాటు వైద్య ఖర్చులకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నాడు. వీరి దీన స్థితిని తెలుసుకున్న ధర్మపురి చెందిన సామాజిక సేవకుడు రేణికుంట రమేష్ ఫిబ్రవరి 3 న ఫేస్ బుక్ లో పోస్ట్ చేసి సాయం అందించాలని కోరాడు. దాతలు స్పందించి దామోదర్ భార్య గంగాభవాని బ్యాంకు ఖాతాకు రూ. 1.63 లక్షలు విరాళాలు పంపించగా వాటి నుండి తక్షణ వైద్య ఖర్చులకు రూ. 50 వేలను స్థానిక సీఐ రాం నర్సింహరెడ్డి చేతుల మీదుగా బాధిత కుటుంబానికి పంపిణీ చేయించారు. మిగతా విరాళాలను భవిష్యత్ వైద్య ఖర్చులకు తన భార్య సేవింగ్ ఖాతాలో నిల్వ ఉంచారు. ఈ సందర్భంగా రమేష్ తో పాటు సాయం అందించిన దాతలను సిఐ అభినందించారు. కార్యక్రమంలో సబ్ ఇన్స్పెక్టర్ ఉదయ్ కుమార్, యూనియన్ బ్యాంక్ మేనేజర్ ఆశిష్ పాల్గొన్నారు.

# చదువుతోపాటు ..పరిశోధనలపై దృష్టి పెట్టాలి



**చురకలు విలేకరి, రాయికల్, ఫిబ్రవరి 28 :** తరగతి గదుల్లో పుస్తకాల్లో ఉన్న సబ్జెక్టు బోధనతోపాటు ప్రయోగాత్మకంగా అవగాహన కల్పిస్తే విద్యార్థుల్లో సృజనాత్మకత పెరుగుతుందని ప్రగతి స్కూల్ కరస్పాండెంట్ బాలే శేఖర్ అన్నారు. శుక్రవారం రాయికల్ పట్టణంలోని ప్రగతి, కృష్ణవేణి, వివేక వర్ధిని,విశ్వశాంతి, ప్రభుత్వ బాలుర పాఠశాలలో, మైతాపూర్ ప్రభుత్వ పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు తయారుచేసిన పలు రకాల పరిశోధనలు ప్రదర్శించి తోటి విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చదువు ఎంత ముఖ్యమో పరిశోధనలు చేయాలనే జిజ్ఞాస అంతే ముఖ్యమని, శాస్త్రీయ ఫలాలు ప్రతి సామాన్యుడికి అందాలన్నారు.విద్యార్థులలో స్ఫూర్తిని రగిలించి భారతీయ యువ శాస్త్రవేత్తలుగా ఎదుగేందుకు తోడ్పాటును అందించాలన్నారు. రాబోయే తరం మరిన్ని ఆవిష్కరణలకు సంసిద్ధం కావాలంటే విద్యార్థి దశ నుంచే సైన్స్ పట్ల, భౌతిక నియమాల పట్ల ఆసక్తి కలిగి ఉండాలన్నారు.నిత్య జీవితంలో మానవులకు ఎన్నో సమస్యలు ఎదురవుతాయని, వాటిని సైన్స్ పద్ధతిలో పరిష్కరించినపుడే ప్రగతి సాధ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివేకవర్ధిని కరస్పాండెంట్ కైరం సత్యం, కృష్ణవేణి టాలెంట్ స్కూల్ కరస్పాండెంట్ వేణుగోపాలరావు, విశ్వశాంతి కరస్పాండెంట్ మచ్చ గంగాధర్ ,ప్రధానోపాధ్యాయులు కాపు శ్రీనివాస్, ఉపాధ్యాయులు చెరుకు మహేశ్వర శర్మ,రాపర్తి నర్సయ్య, జి.తరంగిణి,కె .ప్రశాంత్,ముక్కాల మోహన్ రెడ్డి, వేముల మధు, కలవకోట కార్తీక్, వేమూగంటి గిరిధర్ పాల్గొన్నారు.

# కోరుట్లలో కత్తితో దాడి



**చురకలు ప్రతినిధి, కోరుట్ల, ఫిబ్రవరి 28 :** కోరుట్ల పట్టణం లోని కొత్త బస్టాండ్ ఎదురుగా ఓ షాపుకు వెళ్లే దారి విషయంలో నెలకొన్న వివాదంలో కత్తులతో దాడులకు దిగిన సంఘటన పట్టణంలో చోటు చేసుకుంది.వివరాల్లోకి వెళ్ళితే పట్టణంలోని కొత్త బస్టాండ్ సమీపంలో సుమంత్, రేవంత్ అనే ఇద్దరు అన్నదమ్ములు మంగళి షాప్ నిర్వహిస్తుండగా ప్రేమ్ అనే యువకుడు తోపుడు బండి లో పానీపూరి నిర్వహిస్తున్నాడు. తమ మంగళి షాపునకు వెళ్లే దారికి పానీపూరి బండి అడ్డంగా ఉందని మంగళి షాపు నిర్వాహకులు చెప్పడంతో వారి మధ్య మాటామాట పెరిగి వివాదం చోటు చేసుకుంది.దీంతో ఒకరిపై ఒకరు పరస్పరం దాడులు దిగారు.. కాగా పానీపూరి బండి ప్రేమ్ కత్తితో దాడిగి దిగగా రేవంత్, సుమంత్ కు తీవ్ర గాయాలయ్యాయి. వారిని వెంటనే జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.. సంఘటన స్థలానికి స్థానిక ఎస్సై శ్రీకాంత్ చేరుకొని దాడికి గల కారణాలను దర్యాప్తు చేస్తున్నారు.

# ఎద్దుల బండ్ల పోటీలతో ముగిసిన ఉత్సవాలు



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, ఫిబ్రవరి 28 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం వెంకటాపూర్ గ్రామ స్వయంబు కట్టరాజేశ్వరస్వామి ఆలయంలోశివరాత్రిఉత్సవాలు ఎద్దుల బండ్ల పోటీలతోముగిసాయి. ఘనంగానిర్వహించినఎద్దు ల బండ్ల పోటీలో ప్రథమ విజేత గా ధోనకొండ సురేష్,షెకల్ల, ద్వితీయ విజేత గా క్యాతం జితేందర్, జగదేవుపేట, తృతీయ విజేత గా పెంచల లక్ష్మన్ పొన్నారం లు నిలువగా, మొదటి బహుమతి పావుతులం బంగారం, ద్వితీయ బహు మతి 10, తులాల వెండి, తృతీ య బహుమతి 8 తులాలవెండి దాతల ద్వారా విజేతలకు అంద జేశారు.అనంతరం భక్తులకు అన్న ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్య లో భక్తులు పాల్గొన్నారు.ఈ ఆల య అభివృద్ధి కోసం అల్లం జగదీ శ్ ను కొంతమంది సభ్యులతో కార్యనిర్వాహక కమిటీ ని గ్రామ స్థులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నా రు.

# చలో ఢిల్లీ పోస్టర్ ఆవిష్కరణ




**చురకలు విలేకరి, జగిత్యాల, ఫిబ్రవరి 28 :** మార్చి 28న ఏఐయూసీ చేపట్టిన చలో డిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలనీ స్టేట్ కౌన్సిల్ మెంబర్ మాడిశెట్టి కిరణ్ పిలుపునిచ్చారు. జగిత్యాలలో శుక్రవారం చలో పార్లమెంటు పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కిరణ్ మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న సంక్షేమ చట్టంలో నిబంధనలు ఆయా రాష్ట్రాలకు అనుకూలంగా మార్పులు చేసుకునే నిబంధనలు ఉన్నాయని తెలిపారు. నష్టపరిహారంతో పాటు, 60 సంవత్సరాలు దాటిన వారికి పెన్షన్, వలస కార్మికులు దేశంలో ఎక్కడైనా వరించే విధంగా గుర్తింపు కార్డులు ఉండాలని, సంక్షేమ బోర్డులను రద్దు చేసే ప్రతిపాదన ఉపసంహరించుకోవాలన్నారు. ఆల్ ఇండియా కాన్ఫెడరేషన్ ఆఫ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ మార్చి 28న ఛలో ఢిల్లీ కార్యక్రమానికి పెద్ద ఎత్తున తరలిరావాలని ఏఐసిబిసిడబ్ల్యు పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా సెక్రటరీ రామిల్ల రాంబాబు,సలహా దారు మునిగురి హన్మంత్, సహాయక కార్యదర్శి మల్లారపు నర్సయ్య,ఉపాధ్యక్షుడు మామిడి రాజన్న, క్యాషియర్ పూదరి మల్లేశం, ప్రవీణ్, పనగంటి మల్లారెడ్డి, సతీష్ రావు, వెన్న మహేష్,అందెప్రశాంత్,వెన్న మనీతేజ,రంజిత్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# దేశం గర్వించదగ్గ సివిల్ సర్వంట్ పరికిపండ్ల నరహరి


## -మధ్య ప్రదేశ్ రాష్ట్రంలో నరహరి అనితర సేవలు



**రామ కిష్టయ్య సంగన భట్ల, సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్, కాల మిస్ట్...9440595494**

ఒక సాధారణమైన టైలర్ కుటుంబంలో జన్మించి సామాజికంగా, ఆర్థికంగా ఎన్నో ఒడిదొడుగులను ఎదుర్కొని భారతదేశం గర్వించదగిన స్థానంలో నిలిచారు శ్రీ పరికిపండ్ల నరహరి, ఐఏఎస్.తను పదవ తరగతి చదువుతున్న రోజుల్లోనే ఐఏఎస్ అధికారి కావాలని ధృఢ సంకల్పంతో... ఆ దిశగా అడుగులు వేస్తున్న క్రమంలో అడుగడుగున ఇబ్బందులు ఎదుర్కొన్నారు. తన తండ్రితో మొదటి సారి ఇంజనీరింగ్ కౌన్సిలింగ్ కోసం హైదరాబాద్ వెళ్ళినప్పుడు భోజనం చేయడానికి కూడా డబ్బులు లేని పరిస్థితిని ఈ రోజుకు కూడా పలు సందర్భాల్లో ఆయన గుర్తు చేసుకుంటారు. ఎన్ని కష్టాలు వచ్చిన తన గమ్యం ముందర అవి చిన్నగానే కనిపించేవనీ చెప్తారు.ఇంటి నుండి ప్రతి నెల డబ్బులు పంపించలేని పరిస్థితి ఉండడంతో నెల వారి కర్చులకోసం ట్యూషన్స్ చెప్తూ ఇంజనీరింగ్ లో యూనివర్సిటీ టాపర్ గా నిలిచిన గొప్పతనం ఆయనది. ఇంజనీరింగ్ పూర్తి చేసుకొని ఇండియన్ ఇంజనీరింగ్ సర్వీసేస్, (IES) లో ఉత్తీర్ణత సాధించి ఒక సంవత్సరం పాటు సైంటిస్ట్ గా సేవలు అందించారు. ఆర్థిక ఇబ్బందుల వలన ఒక సంవత్సరం పాటు %×జుూ% ఉద్యోగం చేసి తరువాత ఉద్యోగానికి రాజీనామా చేసి ప్రభుత్వ స్టడీ సర్కిల్లో పూర్తి స్థాయిలో సివిల్స్ కోసం ప్రిపరే షన్ మొదలు పెట్టారు. 2001లో సివిల్స్ లో ఆల్ ఇండియా 84వ ర్యాంక్ సాధించి మధ్య ప్రదేశ్ క్యాడర్ IAS అధికారిగా నియమింప బడ్డారు.ఎన్నో ఆశలు, ఆశయాలతో ఆ స్థానంలో నిలిచిన వారు ప్రతి పోస్టింగ్ లో తన మార్క్ పనితనంతో ప్రజల మరియు రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల మన్ననలు పొందుతున్నారు. మునిసిపల్ కమిషనర్ మొదలుకొని ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శిగా మధ్య ప్రదేశ్ లోని ఎన్నో జటిలమైన సమ్యసలకు సమాధానంగా నిలిచారు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు అందించిన అవార్డులే వారి పని తీరుకు నిదర్శనం.నరహరి హమారా లాడ్లి లక్ష్మి యోజన(బంగారు తల్లి) పథకం రూపొందించారు. భేటీ బచావో - భేటీ పడావో పథకానికి పునాదులు వేసారు. సోషల్ మీడియా ద్వారా గ్రివియన్స్ మొదలుపెట్టిన మొదటి ఐఏఎస్ అధికారిగా నిలిచారు. హరియాలి (హరిత హారం) అనే కార్యక్రమంతో ఒకే రోజు లక్ష మొక్కలని నాటించారు. ఇండోర్ సిటిని స్వచ్ సర్వెక్షన్ లో క్లీనేస్ట్ సిటి ఆఫ్ ఇండియా గా నిలిపారు. ఇండోర్ జిల్లాని బహిరంగ మల మూత్ర విసర్జన రహిత జిల్లాగా నిలిపారు. గ్వాలియర్ జిల్లాలోని 95 శాతం అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో మరియు జన సంద్రంగా ఉండే ప్రదేశాల్లో దివ్యాంగులకోసం కచ్చితంగా రాంప్ లు కట్టించారు. స్కిల్ డెవలప్మెంట్ స్కీమ్స్ ద్వారా ఒక్క సంవత్సరంలో 36 లక్షల మంది యువకులకు బ్యాంకుల ద్వారా ఋణాలు ఇప్పించే కార్యక్రమం చేపట్టారు.నరహరి ఎన్నో రాష్ట్ర ప్రభుత్వ అవార్డులు అందుకున్నారు.వికలాంగుల కోసం వారు చేసిన సేవలను మరియు స్వచ్ సర్వెక్షన్ - ఇండోర్ కు గానూ కేంద్ర ప్రభుత్వం గుర్తించి రాష్ట్రపతి అవార్డు అందించారు.ప్రతి సంవత్సరం భారతదేశ ఉత్తమ ఐఏఎస్ అధికారుల లో పలు ఏజెన్సీస్ మరియు ప్రభుత్వం ఇచ్చే జాబితాలో టాప్ 5 ఐఏఎస్ అధికారిగా నిలిచారు.మధ్య ప్రదేశ్ క్యాడర్ ఐఏఎస్ అధికారిగా విధులు నిర్వర్తిస్తు అన్ని విజయాలు సాధించినప్పటికి తను పుట్టిన గడ్డకి సేవా చేయాలని ఆలోచనతో తన మిత్ర బృందం ద్వారా ఆలయ ఫౌండేషన్ ని స్థాపించి విద్యా, వైద్య మరియు ఉపాధి రంగాలలో సేవా కార్యక్రమాలు చేపడుతున్నారు.మారుమూల గ్రామాల్లో, తండాల్లో మెడికల్ క్యాంప్స్ నిర్వహిస్తున్నారు. తలసెమ్మియా పిల్లల కోసం రక్తదాన శిబిరాలు వందలాది కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నారు.వెయ్యి మందికి పైగా వికలాంగులకు కృత్రిమ అవయవాలు, వీల్ చైర్స్, ట్రై సైకిల్స్, వినికిడి యంత్రాలను అందించారు, నిరంతరాయంగా అందిస్తున్నారు.ఎన్నో పాఠశాలల్లో, కళాశాలల్లో, యూనివర్సిటీలలో స్వయంగా వ్యక్తిత్వ వికాసా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. మోటివేషనల్ స్పీకర్స్ ద్వారా వేల సంఖ్యలో కార్యక్రమాలు ఫౌండేషన్ ద్వారా చేపట్టారు.కార్పొరేట్ కంపెనీలలో యువతీ, యువకులకు ఉచిత నైపుణ్య శిక్షణతో పాటు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నారు.బసంతనగర్ లో శంకర వారి సహకారంతో ఆలయ ఫౌండేషన్ ఉచిత కంటి ఆసుపత్రి నిర్మించి వేల సంఖ్యలో నిరంతరాయంగా ఉచిత కంటి శస్త్ర చికిత్సలు నిర్వహిస్తున్నారు. రాజ్యాంగ బద్ధంగా అన్ని అవకాశాలు అందరికీ దక్కాలి, నిర్ణయాత్మకమైన స్థానాల్లో అన్ని వర్గాల ప్రజలు ఉంటేనే సామాజిక న్యాయం జరుగుతుందని, నాయకులుగా ఎదిగే అవకాశం అందరికి రావాలని, నిస్వార్థంగా ప్రజలకు సేవ చేసే ఆలోచన ఉన్న యువతకి లీడర్షిప్ ట్రైనింగ్ క్లాసెస్ జన అధికార సమితి ద్వారా నిర్వహిస్తున్నారు.సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా అన్ని అవకాశాలు అన్ని వర్గాలు అందిపుచ్చుకొని విధంగా అవగాహన కార్యక్రమాలు కల్పిస్తున్నారు .నైపుణ్యం కలిగిన యువతీ యువకులకు మరియు బ్యాంకులకు వారధిగా BICCI సంస్థ ఉంటు లోన్లు వచ్చే విధంగా సహకారం అందిస్తున్నారు. దైవం మానవ రూపేణా అన్న నానుడికి నిలువెత్తు నిదర్శనంనరహరి ఐఏఎస్...

## రాయికల్ మున్సిపల్ కమిషనర్గా మనోహర్




**చురకలు విలేకరి, రాయికల్, ఫిబ్రవరి 28 :** రాయికల్ మున్సిపల్ కమిషనర్ గా మనోహర్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఖానాపూర్ మున్సిపల్ పరిధిలో మేనేజర్ గా విధులు నిర్వహించి పదోన్నతిపై రాయికల్ మున్సిపల్ కమిషనర్ గా బాధ్యతలు చేపట్టారు.గతంలో పనిచేసిన కమిషనర్ జగదీశ్వర్ గౌడ్ నిర్మల్ కు బదిలీ అయ్యారు. నూతన బాధ్యతలు చేపట్టిన మున్సిపల్ కమిషనర్ కు కార్యదర్శి సిబ్బంది పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు.

**ఖాళీ స్థలాలను క్రమబద్ధీకరించుకోవాలి...**

రాయికల్ పట్టణ పరిధిలో రిజిస్ట్రేషన్ కలిగిన ఖాళీ, లేఅవుట్ స్థలాలను క్రమబద్ధీకరించుకోవాలని మున్సిపల్ కమిషనర్ మనోహర్ అన్నారు.లే అవుట్ల క్రమబద్ధీకరణ కోసం వివరాలు తెలుసుకునేందుకు మున్సిపల్ కార్యాలయంలో ప్రత్యేక సహాయ కేంద్రాన్ని ఏర్పాటు చేశామన్నారు. సందేహాల నివృత్తికి 9493471494 నెంబర్ కు ఫోన్ చేసి వివరాలు తీసుకోవాలని తెలిపారు.

## ఒంటరి జీవితంపై విరక్తి చెంది వ్యక్తి ఆత్మహత్య



**చురకలు విలేకరి, మల్లాపూర్ ఫిబ్రవరి 28 :** మల్లాపూర్ మండల కేంద్రానికి చెందిన ముచ్చుకుర్తి రాజ్ కుమార్ (32) అనే వ్యక్తి ఒంటరి జీవితంపై విరక్తి చెంది తాగుడుకు బానిసై ఆత్మహత్యకు పాల్పడినట్లు శుక్రవారం ఎస్ఐ రాజు తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ముచ్చుకుర్తి రాజ్ కుమార్ గత నాలుగేళ్ల క్రితం వివాహం చేసుకొని ఇటీవల భార్యతో విడాకులై ఒంటరి జీవనం కొనసాగిస్తున్నాడు. భార్య లేక తాగుడుకు బానిసైనాడు. ఈ క్రమంలో స్థానికంగా జాతర వేడుకలకు వెళ్లి వస్తానని ఇంటి వద్ద చెప్పి వెళ్లిన రాజ్ కుమార్ ఎంతకు తిరిగి రాలేదు అతని కోసం తండ్రి, బందువులు ఆరా తీయగా మల్లాపూర్ శివారులో గల ఎల్లమ్మ చెరువు వద్ద చింత చెట్టుకు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడి తండ్రి జనార్ధన్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని. దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రాజు వివరించారు.

## నూతన కార్యవర్గానికి సన్మానం



**చురకలు విలేకరి, మెట్ పల్లి, ఫిబ్రవరి 28 :** మెట్ పల్లి గీత పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు పూదరి సుధాకర్ గౌడ్, ఉపాధ్యక్షులు చర్లపల్లి రాజేశ్వర్ గౌడ్, డైరెక్టర్లను ఇటీవలే ఎన్నిక కాగా మెట్ పల్లి పట్టణంలో ఐలాపూర్ గ్రామ గౌడ సంఘం ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి వారిని ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఐలాపూర్ గీత కార్మిక సంఘ అధ్యక్షులు బండి నరేష్ గౌడ్, క్యాషియర్ గొల్లపల్లి శ్రీనివాస్ గౌడ్, గంగాధర్ రాజలింగం, రాజనర్సయ్య, జలంధర్, ప్రసాద్, సురేష్, సత్యనారాయణ, వెంకటి, డైరెక్టర్లు సత్తయ్య, ఎనుగందుల శ్రీనివాస్ గౌడ్, గుండావేని ప్రణయ్, గౌడ్ ,పొన్నం శ్రీనివాస్ గౌడ్, గొట్టిపర్తి రాజేందర్ గౌడ్, బక్కూరి రమేష్ ,పుల్లచిన్నయ్య గౌడ్, ముంజ సత్య నారాయణ గౌ,డ్ చిన్న అంజా గౌడ్, సుద్దాల వెంకటి, జోగినిపల్లి రాజేశ్వర్,వన్నెల శ్రీనివాస్,గీత కార్మిక సభ్యులుతదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ సెక్టర్ సమావేశం

**చురకలు విలేకరి, మెట్ పల్లి, ఫిబ్రవరి 28 :** మెట్ పల్లి మండలంలోని ఆత్మకూర్, పాటిమీది తాండ అంగన్వాడీ సెక్టార్ సమావేశంలో భాగంగా శుక్రవారం సెక్టార్ సమావేశాన్ని వెల్లుల్ల,జగ్గసాగర్ నిర్వహించినట్లు సూపర్ వైజర్ షమీంసుల్తానా పేర్కొన్నారు.ఈ సమావేశానికి జిల్లా సంక్షేమ అధికారి డాక్టర్ భోనగిరి నరేష్ అంగన్వాడీ టీచర్ల తో మాట్లాడుతూ పోషణట్రాకర్లో,ఫోటో క్యాప్చర్,ఈ-కెవైసి వాటి సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని లో ఆక్టివిటీస్,గ్రోత్ మనిటరింగ్ తదితర విషయాల గురించి అంగన్వాడీ సెంటర్స్ కు కావాల్సిన సౌకర్యాములను అడిగి తెలుసుకున్నారు. అన్ని అంగన్వాడీ కేంద్రాలలో ప్రీస్కూల్ సెలబస్ ప్రకారం నిర్వహించాలని టీచర్స్ కు సూచించారు.అన్ని గ్రామాల అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## చదువుతోపాటు ..పరిశోధనలపై దృష్టి పెట్టాలి



**చురకలు విలేకరి, రాయికల్, ఫిబ్రవరి 28 :** తరగతి గదుల్లో పుస్తకాల్లో ఉన్న సబ్జెక్టు బోధనతోపాటు ప్రయోగాత్మకంగా అవగాహన కల్పిస్తే విద్యార్థుల్లో సృజనాత్మకత పెరుగుతుందని ప్రగతి స్కూల్ కరస్పాండెంట్ బాలే శేఖర్ అన్నారు. శుక్రవారం రాయికల్ పట్టణంలోని ప్రగతి, కృష్ణవేణి, వివేకవర్ధిని,విశ్వశాంతి, ప్రభుత్వ బాలుర పాఠశాలలో, మైతాపూర్ ప్రభుత్వ పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు తయారుచేసిన పలు రకాల పరిశోధనలు ప్రదర్శించి తోటి విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చదువు ఎంత ముఖ్యమో పరిశోధనలు చేయాలనే జిజ్ఞాస అంతే ముఖ్యమని, శాస్త్రీయ ఫలాలు ప్రతి సామాన్యుడికి అందాలన్నారు.విద్యార్థులలో స్ఫూర్తిని రగిలించి భారతీయ యువ శాస్త్రవేత్తలుగా ఎదుగేందుకు తోడ్పాటును అందించాలన్నారు. రాబోయే తరం మరిన్ని ఆవిష్కరణలకు సంసిద్ధం కావాలంటే విద్యార్థి దశ నుంచే సైన్స్ పట్ల, భౌతిక నియమాల పట్ల ఆసక్తి కలిగి ఉండాలన్నారు.నిత్య జీవితంలో మానవులకు ఎన్నో సమస్యలు ఎదురవుతాయని, వాటిని సైన్స్ పద్ధతిలో పరిష్కరించినపుడే ప్రగతి సాధ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివేకవర్ధిని కరస్పాండెంట్ కైరం సత్యం, కృష్ణవేణి టాలెంట్ స్కూల్ కరస్పాండెంట్ వేణుగోపాలరావు, విశ్వశాంతి కరస్పాండెంట్ మచ్చ గంగాధర్ ,ప్రధానోపాధ్యాయులు కాపు శ్రీనివాస్, ఉపాధ్యాయులు చెరుకు మహేశ్వర శర్మ,రాపర్తి నర్సయ్య, జి.తరంగిణి,కె.ప్రశాంత్,ముక్కాల మోహన్ రెడ్డి, వేముల మధు, కలవకోట కార్తీక్, వేమూగంటి గిరిధర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సంజయ్ ప్రత్యేక పూజలు



**చురకలు విలేకరి, మెట్ పల్లి, ఫిబ్రవరి 28 :** మెట్ పల్లి మండలం జగ్గసాగర్ గ్రామంలో నూతనంగా నిర్మించిన శనీశ్వర ఆలయంలో శుక్రవారం జాతర మహోత్సవ కార్యక్రమాల్లో భాగంగా కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ కార్యకర్తలతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని లింగభిసేకం చేసి ప్రత్యేక పూజలు నిర్వహించగా ఆలయ కమిటీ వారు మహా అన్నదాన కార్యక్రమం చేపట్టగా ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ కొబ్బరికాయ కొట్టి అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఆలయం వ్యవస్థాపకులు పాలేపు రాజెంధర్ స్వామి,మాజీ ఎంపీపీ మారు సాయిరెడ్డి, కార్యదర్శి ఈర్నపల్లి ప్రశాంత్,నాయకులు పుల్ల జగన్,ముదాం నర్సింహులు, డాకురి వెంకటేష్, గోపిడీ జగన్మోహన్,పూదరి తిరుపతి పాల్గొన్నారు.

## ఐసిబిఎఫ్ సంస్థ కార్యవర్గంలో ఆత్మకూర్ వాసి




**చురకలు విలేకరి, మెట్ పల్లి, ఫిబ్రవరి 28 :** ఖతర్ దేశంలోనీ ఇండియన్ ఎంబైసీ ఆధ్వర్యంలో పనిచేసే ఐసీబీఫ్ అనే సంస్థాకు ఇండియన్ ఎంబైసీ వారు శుక్రవారం రాష్ట్రల వారిగా కార్యవర్గం ఎంపిక చేయగా మరోసారి మెటపల్లి మండలం ఆత్మకూరు గ్రామానికి చెందిన సుందరగిరి శంకర్ గౌడ్ ఎంపిక అయ్యారు. ఈ మేరకు ఈ కార్యవర్గం రెండు సంవత్సరాలు పనిచేయాగా గతంలో కూడా సుందరగిరి శంకర్ కార్యవర్గ సభ్యుడిగా పనిచేసినట్లు తెలిపారు. కార్మికులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండే వ్యక్తిగా శంకర్ ను ఎంపిక చేయడంతో పలువురు హర్షం వ్యక్తం చేయగా తెలంగాణ గల్ఫ్ సమితి అధ్యక్షుడు మైదం మధుకర్ ఇండియా ఎంబైసీ వారికి ధన్యవాదాలు తెలిపారు.

# గులాం అహ్మద్ హుస్సేన్ సేవలు అభినందనీయం

**-నేటి ఎంఐఎం పార్టీ 67వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు వేలాదిగా తరలిరండి**

**-దారుస్సలాంలో బెలూన్లు ఎగురవేసిన ఎంఐఎం జాతీయ ప్రధాన కార్యదర్శి అహ్మద్ పాషా ఖాద్రి**



**చురకలు ప్రతినిధి,కరీంనగర్, ఫిబ్రవరి28 :** నేటి ఏఐ ఎంఐఎం పార్టీ 67వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు వేలాదిగా తరలిరావాలని, శనివారం 10గంటలకు దారుస్సలామ్ లో ఉండేట్లుగా ప్రతి ఒక్కరూ సమయ పాలన పాటించాలని ఎంఐఎం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఎంఐఎం 67వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని హైదరాబాద్ దారుస్సలాంలో ఎంఐఎం పార్టీ కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ ఆధ్వర్యంలో ప్రతి ఏటా ఎగురవేసే గ్యాస్ బెలూన్ల కార్యక్రమాన్ని, ఎంఐఎం అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ వైసీ ఆదేశాల మేరకు పాషా ఖాద్రి, ఎంఐఎం కరీంనగర్ అధ్యక్షుడు గులాం అహ్మద్ హుస్సేన్ తో కలిసి శు క్రవారం ప్రారంభించారు. ఈసందర్భంగా పాషా ఖాద్రీ మాట్లాడుతూ గత 15 సంవత్సరాలుగా నిరాటంకంగా కరీంనగర్ ఎంఐఎం అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్, ప్రతి ఏడాదికి రెండుసార్లు, పార్టీ ఆవిర్భావ దినోత్సవం రోజున ఓసారి, జల్సా రహమతుల్ లిల్ ఆలమీన్ (మీలాద్ నబీ) సందర్భంగా మరోసారి, తన సొంత ఖర్చుతో ఎంఐఎం పార్టీ జాతీయ కార్యాలయంలో దారుస్సలాం హెడ్ క్వార్టర్ లో, ఈ బెలూన్ ఎగరవేసే కార్యక్రమం ఆనవాయితీగా వస్తుందన్నారు. గులాం అహ్మద్ హుస్సేన్, ఎంఐఎంపార్టీ పట్ల అంకితభావంతో, అధినేత అసదుద్దీన్ ఒవైసీ, అక్బరుద్దీన్ ఒవైసీ పట్ల అమితమైన అభిమానంతో, ఉదార స్వభావాన్ని ప్రదర్శిస్తారని, ఎమ్మెల్యే పాషా ఖాద్రీ సంతోషం వ్యక్తం చేస్తూ.. గులాం అహ్మద్ హుస్సేన్ ను ఈసందర్భంగా ప్రత్యేకంగా అభినందిస్తూ, కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ అభివృద్ధి కోసం.. అంకిత భావంతో అహర్నిశలు శ్రమించే వారికి పార్టీలో ఖచ్చితంగా గుర్తింపు ఉంటుందన్నారు. నేడు పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పార్టీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పెద్దఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో ఎంఐఎం నాయకులు యునూస్, సయ్యద్ గౌస్ మొహియుద్దీన్, ఘాలేబ్, ఫహీం, షాకిర్ నష్వి, అబ్దుల్లా ఖాన్, షకీలోద్దీన్, తబ్రేజ్, తన్వీర్ తదితరులు పాల్గొన్నారు.

### అన్నదాతలకు అండగా ఉంటాం

# రైతుల పక్షాన పోరాటం చేస్తాం

**-బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఫిబ్రవరి 28 :** ఎల్లారెడ్డిపేట మండలం అక్కపల్లి అల్మాస్పూర్, రాజన్నపేట దేవుని గుట్ట తండా బాకురుపల్లి తిమ్మాపూర్ సింగసముద్రం వరకు మల్కపేట నైన్త్ ప్యాకేజీ  కాల్వ నీళ్ల కోసం రైతులు చేసే పోరాటానికి మద్దత్తుగా ఉంటామని బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య అన్నారు. శుక్రవారం దేవుని గుట్ట తండా లో ఎండిపోయిన పంట కాలువ, పంట పొలాలను మాజీ జెడ్పిటిసి చీటీ లక్ష్మణ్ రావు, బీఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి పరిశీలించి మాట్లాడారు. గత 15 రోజులుగా భూగర్భ జలాలు అడుగంటి  బోరు బావుల్లో నీల్లు లేక అరగోస పడుతున్నారని తెలిపారు. ఎండుతున్న వరిపోలాన్ని చూడలేక పశువులను మేతకు వదులుతున్న దుస్థితి నెలకొన్నదని అన్నారు. వెంటనే మిడ్ మేనేర్ నీటిని మల్కపేటకు పంపింగ్ చేసి రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇక్కడ బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వరుస కృష్ణ , పీఏసీఎస్ చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్ అందే సుభాష్ ,కొండ రమేష్ గౌడ్ ,నాయకులు నమిలికొండ శ్రీనివాస్, గూగులోత్ పెంటయ్య, అజ్మీర రాజు నాయక్,అజ్మీర తిరుపతి నాయక్, భూక్య ప్రభు, ధరావత్ కళ్యాణ్ తదితరులు ఉన్నారు.

# గాయత్రి విద్యానికేతన్‌లో సైన్స్ ఎక్స్‌పో



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఫిబ్రవరి 28 :** జాతీయ విజ్ఞాన దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ రోజు పెద్దపల్లి పట్టణంలోని గాయత్రి విద్యానికేతన్ లో  సైన్స్ ఎగ్జిబిషన్ ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన గాయత్రి విద్యా సంస్థల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ రిబ్బన్ కత్తిరించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన సర్ సి వి రామన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రముఖ భారతీయ భౌతిక శాస్త్రవేత్త మరియు నోబెల్ బహుమతి గ్రహీత డా. సి.వి. రామన్ గారి రామన్ ఎఫెక్ట్ ఆవిష్కరణను పురస్కరించుకుని ప్రతి ఏడాది ఫిబ్రవరి 28న ఈ దినోత్సవాన్ని జరుపుకుంటామని అన్నారు. విద్యార్థులు తమ శాస్త్రీయ ప్రదర్శనల ద్వారా ఆవిష్కరణలకు, శాస్త్ర విజ్ఞానానికి గల ప్రాధాన్యతను తెలుసుకునేలా ఈ సైన్స్ ఎగ్జిబిషన్ ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. శాస్త్ర అభివృద్ధి సమాజంలో ఎంత ముఖ్యమో వివరిస్తూ విద్యార్థులను ప్రేరేపించారు. “శాస్త్రం మన జీవితంలో ఓ కీలక పాత్ర పోషిస్తోంది. విద్యార్థులు అన్వేషణ భావనను పెంపొందించు కోవడం సమాజ అభివృద్ధికి ఎంతో అవసరం” అని పేర్కొన్నారు. విద్యార్థులకు విజ్ఞ శాస్త్రం పట్ల అభిరుచి కలిగేలా, వారిలో దాగి ఉన్న శాస్త్ర సాంకేతిక నైపుణ్యాలను వెలికితీయ డానికి ఇలాంటి సైన్స్ ఎగ్జిబిషన్ లు ఎంతో ఉపయోగపడతాయి అని అన్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులకు విజ్ఞాన సంబంధిత ప్రదర్శనలు, ప్రాజెక్ట్ ప్రదర్శనలు ఏర్పాటు చేశారు. విద్యార్థులు ప్రదర్శించిన బ్లడ్ గ్రూప్ టెస్టింగ్ విధానం, న్యూ ఇన్నోవేషన్ ఆఫ్ ఫార్మింగ్, వ్యర్థాల నుండి కరెంట్ ఉత్పత్తి, ప్లాస్టిక్ నుండి ఇటుకల తయారీ, అగ్ని ప్రమాదాలను పసిగట్టే నమూనా, పార్క్ ఆఫ్ ట్రిగొనమెట్రీ తదితర నమూనాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. అనంతరం విద్యార్థులకు సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. ఇటీవల మహబూబ్ నగర్ లో నిర్వహించిన రాష్ట్ర స్థాయి రాజ్య స్తరీయ బాల్ వైజ్ఞానిక్ ప్రదర్శిని - 2025 లో పాల్గొన్న అమీమా తహ్రీం (9వ తరగతి) మరియు గైడ్ టీచర్ ఎం. సదానందం లకి ప్రశంసా పత్రాలు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమం విజ్ఞాన సాధనలో విద్యార్థుల ఉత్సాహాన్ని పెంపొందించడంతో పాటు, శాస్త్రవేత్తల గొప్పతనాన్ని గుర్తు చేస్తూ విజయవంతంగా ముగిసిన ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ రజనీ శ్రీనివాస్, ప్రిన్సిపాల్ విజయ్, రజియుద్దీన్, సదానందం, శ్రీనివాస్, రమేష్ బాబు, ఉపాధ్యాయ బృందం, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## క్రీడాకారులను అభినందించిన కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల



**చురకలు ప్రతినిధి కరీంనగర్ ఫిబ్రవరి 28 :** బెంగళూరులో జరిగిన ఆల్ ఇండియా బాడీబిల్డింగ్ పోటీల్లో.. తెలంగాణ రాష్టం నుండి  ప్రాతినిధ్యం వహించిన  కరీంనగర్ నగరానికి చెందిన షేక్ జియా హుస్సేన్  జూనియర్ మిస్టర్ ఇండియా టైటిల్ గెల్చుకున్నారు. అదేవిధంగా  హైదరాబాదులో జరిగిన ఆల్ఇండియా కరాటే పోటీల్లో.. కరీంనగర్ నగరానికి చెందిన మహమ్మద్ సజ్జాద్ బ్లాక్ బెల్ట్ సాధించారు. ఈ నేపథ్యంలో వారు నేడు కరీంనగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కరీంనగర్ శాసనసభ్యులు గంగుల కమలాకర్ ను మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గంగుల వారిని అభినందించి శాలువాతో సత్కరించారు. మరిన్ని విజయాలు సాధించి ఇటు రాష్ట్రానికి అటు దేశానికి మంచి పేరు తీసుకురావాలని క్రీడాకారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గంగులతో పాటు  బిఆర్ఎస్ పార్టీ మైనార్టీ విభాగం అధ్యక్షులు మీర్ షౌకత్ అలీ, మాజీ కార్పొరేటర్లు వాల రమణారావు, దిండిగాల మహేష్, తోట రాములు, బోనాల శ్రీకాంత్, నాయకులు గందె మహేష్, కర్ర సూర్య శేఖర్, ఆసిమ్ తదితరులు ఉన్నారు.

## మానేరు సీబీఎస్ఈ స్కూల్‌లో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం



**చురకలు ప్రతినిధి కరీంనగర్ ఫిబ్రవరి 28 :** కరీంనగర్ పద్మనగర్‌లోని మానేరు సీబీఎస్ఈ పాఠశాలలో శుక్రవారం జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన సైన్స్ ఫేర్ ఆహుతులను ఎంతగానో ఆకట్టుకుంది. ఈ సందర్భంగా పాఠశాలకు చెందిన పలువురు విద్యార్థులు రైతులకు, సమాజానికి ఉపయోగపడే పలు ప్రదర్శనలు చేసి అబ్బురపరిచారు. అంతకుముందు ఈ కార్యక్రమాన్ని మానేరు విద్యాసంస్థల అధినేత కడారి అనంతరెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి విద్యార్థులు తయారు చేసిన ప్రదర్శనలను తిలకించి మాట్లాడారు. ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 28న జాతీయ స్కెన్స్ డే జరుపుకుంటారన్నారు.  స్ధజిజిసీవీ రామన్ 1928లో రామన్ 'రామన్ ఎఫెక్ట్' యొక్క సంచలనాత్మక ఆవిష్కరణ, ఈ ఆవిష్కరణ సీవీ రామన్‌కు 1930లో భౌతిక శాస్త్రంలో నోబెల్ బహుమతిని సంపాదించిపెట్టగా సైన్స్‌లో నోబెల్ గెలుచుకున్న తొలి భారతీయుడిగా నిలిచారని విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో మానేరు విద్యాసంస్థల డైరెక్టర్ కడారి సునీతా రెడ్డి తో పాటు ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

## గుట్ట రాజరాజేశ్వర స్వామి రాథోత్సవం



**చురకలు విలేకరి. బీర్ పూర్ ఫిబ్రవరి 28 :** బీర్ పూర్ మండలం తుంగూర్ గ్రామంలోని శ్రీ గుట్ట రాజరాజేశ్వరి స్వామి ఆలయంలో అంగరంగ వైభవంగా రథోత్సవం జరిగింది. మండలంలోని వివిధ గ్రామాల నుండి మరియు అదిలాబాద్ జన్నారం జిల్లాల నుండి అధిక సంఖ్యలో భక్తులు హాజరయ్యారు. స్వామి వారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. భక్తులు స్వయంగా స్వ హస్తములచే స్వామి వారి రతాన్ని  లాగి సంతృప్తి చెందారు.అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో. అర్చకులు.ఆలయ చేర్మెన్ కొల్లూరి ప్రభాకర్,మాజీ సర్పంచ్ శ్రీమతి జీతేందర్,మాజీ ఉపసర్పంచ్ రమేష్ మాజీఎంపిటీసీ,మల్లేశ్వరి తిరుపతి,వార్డనెంబర్లు,గ్రామస్థులు భక్తులు పాల్గొన్నారు.

# జిల్లాస్థాయి ప్రతిభాపాటవ పోటీలలో ప్రదర్శన



**చురకలు ప్రతినిధి కరీంనగర్ ఫిబ్రవరి 28 :** విద్యార్థులకు విద్యతో పాటు పలు పోటీ పరీక్షల నుంచి విస్తృతంగా అవగాహన కల్పించాలని మరియు వాటి ఆధారంగానే గుర్తింపు పొందుతారని మరియు విజయాలను సాధిస్తారని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా?వి.నరేందర్ రెడ్డి స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో ప్రముఖ దినపత్రిక వారి ఆధ్వర్యంలో నిర్వహించినటువంటి జిల్లా స్థాయి ప్రతిభాపాటవ పోటీలలో పాఠశాలకు చెందినటువంటి అత్యుత్తమ ప్రదర్శనతో పాటు ద్వితీయ బహుమతులు సాధించిన సందర్భంగా ఏర్పాటు చేసినటువంటి ప్రత్యేక అభినందన సభకు ముఖ్య అతిథిగా హజరై మాట్లాడారారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు ప్రాథమిక దశనుండే పలు ప్రతిభా పాటవ పోటీలను నిర్వహిం చాలని మరియు అందులో పాల్గొనేందుకు ప్రోత్సాహం అందించాలని తద్వారా చాలా అనుభవం పొందుతారని చెప్పారు. ప్రతి విద్యార్థి ప్రాథమిక దశనుండే వివిధ కార్యక్రమాల్లో పాల్గొని మరియు పోటీ పరీక్షలకు హాజరై ప్రాతినిధ్యం వహించి పలు విజయాలను నమోదు చేయాలని కోరారు. నేడు చాలా మంది విద్యార్థులకు పలు అంశాల గురించి అవగాహన లేమితో ఎంతో కోల్పోతు న్నారని మరియు విజయాన్ని సునాయాసంగా సాధించ లేకపోతు న్నారని అభిప్రాయ పడుతూ విద్యార్థులకు ప్రతిభాపాటవ పోటీలగురించి తెలియజేయడానికై మరియు అందులో పాల్గొనటానికై పాఠశాల ప్రణాళికల్లో భాగంగా విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహిస్తూ బహుమతులను అందజేయడం జరుగుతుందని చెప్పారు. ఈ క్రమంలో నేడు జిల్లా కేంద్రంలో నిర్వహింబడిన జిల్లాస్థాయి ఉపన్యాస పోటీలలో శ్రీజన్ రెడ్డి, 9వ తరగతి, ద్వితీయ బహుమతి గెలుపొందాడని మరియు కె. విక్రాంత్, 9వ తరగతి, జిల్లాస్థాయి క్విజ్ పోటీలలో ద్వితీయ బహుమతి గెలుపొందాడని హర్షం వ్యక్తం చేస్తు విద్యార్థులకు ప్రశంసా పత్రాలను అందజేసి రానున్న రోజులలో మరిన్ని విజయాలు సాధించి సమాజంలో అగ్రగామిగా ఉ ండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

# పదవి విరమణ పొందిన ముగ్గురు పోలీస్ అధికారులు

**-ఘనంగా సన్మానించి, వీడ్కోలు పలికిన కరీంనగర్ పోలీస్ కమీషనర్**




**చురకలు ప్రతినిధి కరీంనగర్ ఫిబ్రవరి 28 :** కరీంనగర్ కమీషనరేట్ లో పనిచేస్తూ పదవీకాలం ముగిసిన కమ్యూనికేషన్ విభాగం నందు పనిచేస్తున్న ఎస్సై 1. జి నరసింహారావు 35 సంవత్సరాలు,ఇద్దరు ఏఎస్సైలు 2.సీసీఆర్బి నందు విధులు నిర్వహిస్తున్న యం.డి. మన్సూర్ 41 సంవత్సరాలు, 3.రూరల్ పోలీస్ స్టేషన్ నందు పనిచేస్తున్న కె అంజయ్య 40 సంవత్సరాలు, సుదీర్ఘ కాలంపాటు పోలీసు శాఖకు సేవలందించి శుక్రవారంనాడు పదవి విరమణ పొందారు. కమీషనరేట్ కేంద్రంలోని కాన్ఫరెన్స్ హాలునందు ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి మాట్లాడుతూ ప్రతీ ప్రభుత్వ ఉద్యోగికి పదవి విరమణ అనివార్యమన్నారు. ఎన్నో సవాళ్లతో కూడుకుని వున్న పోలీస్ ఉద్యోగం సంపూర్ణంగా చేసి పదవి విరమణ పొందడమే గొప్ప విజయం అన్నారు. ఇంతకాలం సేవలందించగలిగారంటే కుటుంబ సభ్యుల సహకారం కూడా ఎంతో ఉందన్నారు. పదవివిరమణ పొందుతున్న అధికారులు ఆరోగ్యాన్ని కాపాడుకోవాలన్నారు. అనంతరం పదవి విరమణ పొందుతున్న అధికారులకు పోలీస్ కమీషనర్ పూలమాలవేసి శాలువాతో సత్కరించారు. వారికి జ్ఞాపికలు అందచేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ ఏ.లక్ష్మీనారాయణతో పాటుగా సీసీఆర్బి ఏసీపీ విజయ్ కుమార్, రిజర్వు ఇన్స్పెక్టర్ శ్రీధర్ రెడ్డి (సంక్షేమం), కరీంనగర్ పోలీస్ అసోసియేషన్ అధ్యక్షులు ఎస్సై మామిడి సురేందర్ ఇతర అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# బిజెపి కార్యకర్తలకు అండగా ఉంటా

**-బిజెపి జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి**


**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట పిబ్రవరి 28 :** బిజెపి కార్యకర్తలకు అండగా ఉంటానని జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల గొల్లపల్లి లో శుక్రవారం పార్టీ కార్యకర్త దాసరి శ్రీకాంత్ కు గత నెల బైక్ పై వెళ్తుండగా ప్రమాదవశాత్తు కింద పడిపోయాడు. సమాచారం తెలుసుకున్న ఆయన శుక్రవారం వారి స్వగృహాలకు వెళ్లి పరామర్శించారు. అదేవిధంగా నారాయణపురం గ్రామంలో శెట్టిపల్లి కిష్టయ్య ఇటీవల ప్రమాదవశాత్తు బైక్ పైనుంచి కిందపడి గాయాలు కాగా వారిని కూడ పరామర్శించి ఇరువురికి మనోధైర్యాన్ని కల్పించారు. ఈ సందర్భంగా బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షులు రెడ్డ బోయిన గోపి మాట్లాడుతూ పార్టీ అన్ని విధాలుగా అండగా ఉంటుందని భరోసా కల్పించారు. తనతోపాటు మండల అధ్యక్షులు పొన్నాల తిరుపతి రెడ్డి , బీజేవైఎం జిల్లా అధ్యక్షులు రాగుల రాజిరెడ్డి,మండల ప్రధాన కార్యదర్శి, చందుపట్ల లక్ష్మారెడ్డి, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు బోమ్మడి స్వామి, ఎస్సీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు ఉడుగుల యాదగిరి, తంగళ్ళపల్లి ఎస్సీ మోర్చా అధ్యక్షులు వంశీ, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి మానక కుమార్, బీజేవైఎం మండల అధ్యక్షులు జితేందర్ రెడ్డి, కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు పిట్ల శ్రీశైలం, మండల ఉపాధ్యక్షులు దాసరి గణేష్, సోషల్ మీడియా కన్వీనర్ శాగ లక్ష్మణ్, బూత్



అధ్యక్షులు పందిళ్ళ మధు, మరియు బీజేవైఎం నాయకులు ఆకుల సృజన్,ఆకుల సాగర్,దండు సాయి,పిట్లరాజు,పల్ల కొండ శంకర్ ఉన్నారు.

# కమాన్‌పూర్‌లో సైన్స్ డే

**చురకలు ప్రతినిధి, కమాన్ పూర్ ఫిబ్రవరి 28 :** కమాన్ పూర్ జిల్లా పరిషత్ పాఠశాలలో సైన్స్‌డే శుక్రవారం ఘనంగా నిర్వహించడం జరిగింది. దీనిలో భాగంగా సివిరామన్ చిత్రపటానికి పూలమాలలతో అంకరిచడం జరిగింది. సైన్స్ డే సందర్భంగా విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహించి బహుమతులు అందించడం జరిగింది. విద్యార్థులు రంగవల్లులతో పాఠశాలను సుందరంగా అలంకరించారు. క్విజ్ లో ఉత్సాహంగా పాల్గొన్నారు. సైన్స్ ఎగ్జిబిషన్‌లో పాల్గొని సైన్స్ డే ని ఘనంగా నిర్వహించుటలో భాగస్వామ్యులు



అయ్యారు. ఈ కార్యక్ర మంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాధికారి ఇల్లందుల విజయ్ కుమార్ ఇంచార్జి ప్రధానోపా ధ్యాయులు రాజేశ్వర్ రావు, ఉపాధ్యాయులు సతీష్,రజిత కుమారి,శంకర్, స్రవంతి, రమేష్, ఈశ్వర్, నంబయ్య మరియు విద్యార్థులు పాల్గొనిజయప్రదం చేయడం జరిగింది.

## మాదిగ అమరవీరుల సంస్మరణ దినోత్సవం నిర్వహించాలి



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట ఫిబ్రవరి 28 :** రాజన్న సిరిసిల్ల జిల్లాలోని మార్చి ఒకట వ తేదీనా గ్రామ గ్రామాన మాదిగ అమరవీరుల సంస్మరణ దినోత్సవం ఘనంగా నిర్వహించాలని మహజన సోషలిస్టు పార్టీ ఎం ఎస్ పి జిల్లా అధ్యక్షులు కానాపురం లక్ష్మణ్ మాదిగా పిలుపు నిచ్చారు. ఎల్లారెడ్డిపేట వీర్నపల్లి ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా మహజన సోషలిస్టు పార్టీ ఎం ఎస్ పి జిల్లా అధ్యక్షులు కానాపురం లక్ష్మణ్ మాదిగ హాజరై మాట్లాడుతూ గ్రామాలలో మండల కేంద్రాలలో ఉదయం మండల అధ్యక్షులు గ్రామ అధ్యక్షుల ఆధ్వర్యంలో అమరవీరుల దినోత్సవం జరుపుకొని మధ్యాహ్నం 12 గంటలకు రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రానికి ప్రతి ఊరు నుండి చేరుకోవాలని అంబేద్కర్ చౌరస్తా దగ్గరికి అక్కడ టౌన్ అండ్ జిల్లా ఆధ్వరంలో పెద్ద ఎత్తున అమరవీరులకు జోహార్లు నివాళులర్పించడం జరుగుతుంది. 30 ఏళ్ల పోరాటంలో అసువులు బాసిన మాదిగ అమరవీరులకు గ్రామ గ్రామాన ఘనమైన నివాళులు అర్పించి మాదిగ వాడల్లో సంస్కరణ సభలు ఏర్పాటు చేసి వారి త్యాగాలను గుర్తు చేస్తూ కీర్తించాలని ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి మరియు అనుబంధ విభాగాల శ్రేణులకు ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వీర్నపల్లి మండల అధ్యక్షులు గద్దరాశి బగవంతం మాదిగ గారు ఎల్లారెడ్డిపేట మండల అధ్యక్షులు సోమవారం శరవిందు మాదిగఉపాధ్యక్షులు ముక్క దేవయ్య ప్రధాన కార్యదర్శినరేష్ బి రాజేష్ మాదిగ మొక్క దేవయ్య మాదిగ టి నరసయ్య మాదిగ జే దేవయ్య మాదిగ సీనియర్ నాయకులు వడ్లూరి రాజా మాదిగ పొత్తూరి రాజం మాదిగ ఎం శంకర్ మాదిగ సతీష్ మాదిగ మధు మాదిగ సురేష్ మాదిగరెండు మండలాల అధ్యక్ష కార్యదర్శులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగ విరమణ సన్మాన కార్యక్రమము



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఫిబ్రవరి 28 :** సింగరేణి సంస్థ ఆర్ జి టు ఏరియాలో జూనియర్ ఇంజినీర్ గా విధులు నిర్వహించిన యశ్వంత్ రావ్ మరియు డిప్యూటీ సూపరింటెండెంట్ గా విధులు నిర్వహించిన ఏం.సీతాపతి శుక్రవారం ఉద్యోగ విరమణ పొందుతున్న సంధర్భంగా జిఎం కార్యాలయం నందు వీడ్కోలు కార్యక్రమము నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏరియా జనరల్ మేనేజర్ బి.వెంకటయ్య ముఖ్య అతిథిగా హాజరై ఉద్యోగ విరమణ పొందిన ఉద్యోగులను శాలువాలతో ఘనంగా సన్మానించి జ్ఞాపిక అందజేశారు. ఇద్దరు ఉద్యోగులు కూడా సింగరేణిలో వివిధ హెూదాలలో పని చేసి అందరి మన్ననలను పొంది సంస్థకు సేవలు అందించి పదవి విరమణ పొందడం గొప్ప విషయమని ఏరియా జనరల్ మేనేజర్ బి.వెంకటయ్య అన్నారు. వారి పదవి విరమణ అనంతరం వారి యొక్క శేషజీవితం అష్టఐశ్వర్యాలతో, ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో గడపాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమములో ఏఐటియుసి బ్రాంచ్ సెక్రెటరీ జిగురు రవీందర్,ఏరియా రక్షణ అధికారి ఎస్.సంతోష్ కుమార్, డీజిఎం పర్సనల్ & అధికార ప్రతినిధి ఎస్.అనిల్ కుమార్, డీజీఎం సివిల్ ధనుంజయ, డీజీఎం ఐఈ మురళీకృష్ణ, డీజీఎం ఫైనాన్స్ వెంకట రామచంద్ర, సీనియర్ ఎస్టేట్స్ సునీతా, పర్చేస్ ఎస్ ఈ పండరీనాథ్, ఏరియా సెక్యూరిటి అధికారి షరీఫ్ మహమ్మద్, ఏంవిటిసి మేనేజర్ మురళీకృష్ణ, ఫారెస్ట్ అధికారి నవీన్ కుమార్మరియు డివైపిఎం వేణుగోపాల్ జీఎం ఆఫీస్ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ హామీలపై నిలదీయాలి

-త్వరలో నియోజకవర్గ ఆత్మీయ సమ్మేళనం
-మండల ముఖ్య కార్యకర్తల సమావేశంలో హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి



**చురకలు విలేఖరి హుజురాబాద్ ఫిబ్రవరి 28 :** హుజరాబాద్ నియోజకవర్గానికి నేను ఒక్కడినే ఎమ్మెల్యేని కాదని, తాను ఎమ్మెల్యేగా గెలిచేందుకు కష్టపడిన ప్రతి కార్యకర్త ఎమ్మెల్యేనేనని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. శుక్రవారం హుజురాబాద్ కెసి క్యాంపు లోని ఎమ్మెల్యే కార్యాలయంలో ఏర్పాటుచేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారిని ఉద్దేశించి మాట్లాడారు. హుజురాబాద్ నియోజకవర్గం లోని సమస్యల పరిష్కారానికి ఎల్లవేళలా పోరాడుతూనే ఉంటానన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫల మైందని, ప్రభుత్వం ఇచ్చిన హామీలపై ప్రతి కార్యకర్త ఎప్పటికప్పుడు నిలదీయాలని పిలుపునిచ్చారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ వారిని నిలదీస్తే తనపై కేసులు పెడుతున్నారని, ఎన్ని కేసులు పెట్టిన హామీలు నెరవేర్చే వరకు ప్రభుత్వాన్ని వదిలిపెట్టేదే లేదన్నారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన అభివృద్ధిని మరోసారి ప్రజల ముందు ఉంచేందుకు ప్రతి ఒక్కరు చర్చ జరపాలన్నారు. ప్రతి గ్రామంలో బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు చేసిన అభివృద్ధి కార్యక్రమాల వివరాలను కూడా ప్రజలకు తెలిసేలా కార్యక్రమాలు చేపట్టాలన్నారు. అలాగే మార్చి 10వ తేదీ వరకు అన్ని గ్రామాల్లో వివిధ కమిటీలు వేయాలని అన్నారు. ఇక నుంచి రాబోయే ప్రతి ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ గెలిచి తీరుతుందని, పోటీ చేసే వారి ముందుండి గెలిపించుకునే బాధ్యత తనదని అన్నారు. నియోజకవర్గంలోని ఏ కార్యకర్త అధైర్య పడవద్దని, ప్రతి కార్యకర్తకు వెన్నుదన్నుగా ఉంటానని అన్నారు. నియోజకవర్గ ప్రజలకు ఎలాంటి సమస్యలు ఉన్న ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సంప్రదిస్తే వారికి న్యాయం జరిగేలా చూసుకుంటానని అన్నారు. కార్యకర్తలతో పాటు నియోజకవర్గ ప్రజలకు ఏవైనా ఇబ్బందులు ఉంటే తనను ఫోన్లో సంప్రదిస్తే వారి సమస్యను పరిష్కరించేందుకు ఎల్లవేళలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. నియోజకవర్గ ప్రజలందరిని కలుపుకుని ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేస్తానని అన్నారు. మండలం లోని కాట్రపల్లి, చిన్నపాపయ్యపల్లి, పెద్దపాపయ్యపల్లి, కందుగుల, ధర్మరాజుపల్లి, కనుకులగిద్ద, జూపాక బొత్తలపల్లి, రాంపూర్, రంగాపూర్, సిర్సపల్లి, వెంకట్రావుపల్లి, పోతిరెడ్డిపేట, సింగాపూర్, మాందాటిపల్లి, తుమ్మనపల్లి, రాజపలల్లి,చెల్పూర్,శాలపల్లి- ఇందిరా నగర్ వివిధ గ్రామాల మాజీ సర్పంచులు,మాజీ ప్రజా ప్రతినిధులు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యుత్ సమస్యల పరిష్కారానికి విద్యుత్ ప్రజావాణి

-జగిత్యాల సర్కిల్ సూపరిండెంట్ ఇంజనీర్ సాలియా నాయక్

**చురకలు విలేకరి, జగిత్యాల, ఫిబ్రవరి 28 :** ఎన్పీడీసీల్ పరిధిలోని విద్యుత్ వినియోగదారులందరికి మరింత చేరువై వారికి వినూత్న సేవలు అందిస్తున్నామని జగిత్యాల సర్కిల్ సూపరిండెంట్ ఇంజనీర్ సాలియా నాయక్ అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ వినియోగదారులకు మరింత చేరువై వారి సమస్యల పరిష్కార దిశగా విద్యుత్ ప్రజావాణి కార్యక్రమం ప్రతి సోమవారం నిర్వహిస్తున్నామని, కన్స్యూమర్ రిసెప్షన్ డెస్క్ కూడా వినియోగదారుల ఫిర్యాదుల పరిష్కరించడానికి అన్ని సర్కిల్ , డివిజన్,సెక్షన్ ఆఫీస్ లలో అమలు చేస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంతో నేరుగా వినియోగదారుల సమస్యలు తెలుసుకొని సమస్య తీవ్రతను బట్టి అప్పటికప్పుడే లేదా సమయం తీసుకొని పరిష్కరించడానికి దోహద పడుతుందని తెలిపారు. వారితో సత్సంబంధాలు మెరుగు పడుతాయ న్నారు. రైతుల సమస్యలను విని వారి సమస్యలను పరిష్కరించడానికి విద్యుత్ అధికారుల పోలం బాట కార్యక్రమాన్ని చేపట్టామని ఈ కార్యక్రమం మంచి సత్ఫలితాలు ఇస్తుందని చెప్పారు. ఇందులో వంగిన పోల్ లు , లూజ్ లైన్లు, మధ్య స్థంబాలు ఏర్పాటు చేస్తున్నామని వివరించారు జీరో విద్యుత్ ప్రమాదాల లక్షంగా సర్కిల్ లోని డి..ఈ టెక్నికల్ ఆధికారులను సేఫ్టీ అధికా రులుగా నియమించామని , వినియోగదారులకు విద్యుత్ ప్రమాదాల నివారణకు విస్తృత ప్రచారం కలిపించి వినియోగదారుల్లో చైతన్యం కలిపిస్తున్నారని వివరించారు . రైతులు , వినియోగదారులు ఎట్టి పరిస్థితిల్లో సంస్థ చేయవలసిన విద్యుత్ పనులు చేయకూడదని 1912 ద్వారా సేవలు పొందవచ్చని కోరారు. విద్యుత్ సరఫరాలో సాంకేతికంగా సమస్యలు ఉత్పన్నం అయినప్పుడు ప్రత్యామ్నాయ విద్యుత్ సరఫరా అందించడానికి 33/11 కెవి ఇంటర్ లింకింగ్ లైన్లు ఏర్పాటు చేశామన్నారు.పాత సబ్ స్టేషన్లను పున్నరుద్దరిస్తున్నామని అన్నారు . సుదూరమైన లైన్ల మధ్యలో ఎబి స్విచ్ లు పెడుతున్నామని , ఫాల్ట్ ప్యాసేజ్ ఇండికేటర్లు కూడా పెట్టామని తద్వారా అంతరాయాలు త్వరిత గతిన గుర్తించి పున్నరుద్దరిస్తున్నామని తెలిపారు.వినియోగదారునికి కొత్త సర్వీసుల మంజూరులో ఏదైనా కారణం చేత దరఖాస్తును తిరస్కరించకుండా వినియోగదారుడు తగు విధంగా స్పందించడానికి మరొక అవకాశం కల్పిస్తున్నామన్నారు. వివిధ కారణాల వలన డిపార్ట్మెంట్ రూల్‌కు లోబడి కొత్త సర్వీసుల మంజూరు ఆలస్యం కాకుండా ఉండేందుకు వినియోగదా రునికి దరఖాస్తు చేసుకున్న దానిపై మెసేజ్ రూపకంగా ప్రతి ఒక్క దశలో వెళుందన్నారు.సాంకేతిక పరంగా మరిన్ని అంశాలు జోడించి టీజీఎన్పీడీసీల్ యాప్‌ను రూపొందించడం జరిగిందని , వినియోగదారుల సౌకర్యార్థం 19 ఫీచర్లతో టీజీఎన్పీడీసీల్ యాప్ ఉందన్నారు. వినియోగదారులు తమ నెల వారి బిల్లులను టీజీఎన్పీ డీసీల్ యాప్ డౌన్ లోడ్ చేసుకొని చెల్లించవచ్చని పేర్కొన్నారు.ఈ యాప్ చాల సురక్షితం ,సులువుగా విద్యుత్ బిల్లులు చెల్లించవచ్చని చెప్పారు.కేవలో రెండు నిమిషల్లో ఆన్ లైన్ ద్వారా చెల్లించవచ్చన్నారు. రైతులకు నూతన సర్వీసుల మంజూరు విషయంలో సులభతరంగా అర్ధమయ్యే రీతిలో ఉండేందుకు ఎస్టిమేట్‌కు సంబంధించిన మెటీరియల్స్ తాలూకు వివరాలు,స్కెచ్ (నక్ష) అన్ని ఇప్పటి నుండి తెలుగులో అందిస్తున్నామని వివరించారు.వినియోగదారులకు నిరాటంకంగా విద్యుత్ సరఫరా అందించడానికి ఆహార్నిశలు శ్రమిస్తూ,వారి మరిన్ని ఉన్నత సేవలు అందిస్తున్నామని పేర్కొన్నారు. ఎటువంటి విద్యుత్ సమస్య తలెత్తిన 1912 టోల్ ఫ్రీనంబర్ కు సంప్రదించాలని కోరారు.

# విద్యార్థులు సృజనాత్మకతను పెంపొందించుకోవాలి

-కోరుట్ల ఎమ్మెల్యే డా. కల్వకుంట్ల సంజయ్




**చురకలు విలేకరి, మెట్ పల్లి, ఫిబ్రవరి 28 :** విద్యార్థులు సృజన్మాతకను పెంపొందించుకోవాలని కోరుట్ల ఎమ్మెల్యే డా. కల్వకుంట్ల సంజయ్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని జ్ఞానోదయ డిగ్రీ కళాశాలలో రిమోట్ సెన్సింగ్, జియో స్పెపియల్ టెక్నాలజీలపై అవగాహన సదస్సుకు ఎమ్మెల్యే హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేగవంతంగా అభివృద్ధి చెందుతున్న ఈ రంగంలో విస్తారమైన అవకాశాలు లభిస్తాయన్నారు. వాతావరణ మార్పు, ప్రణాళిక, విపత్తు నిర్వహణ, వ్యవసాయం, పర్యావరణ పరిరక్షణ వంటి సమస్యలను పరిష్కారించడంలో రిమోట్ సెన్సింగ్, జియో స్పెసియల్ టెక్నాలజీలు ఏలా కీలకపాత్ర పోషిస్తాయో అనుభవజ్ఞుడైన తోగిటి ప్రేమకుమార్ విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జ్ఞానోదయ డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ ఇల్లెందుల శ్రీనివాస్, ప్రిన్సిపల్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆర్థిక క్రమశిక్షణతో
# కూడిన పొదుపే భవిష్యత్తుకు భరోసా



-జిల్లా అదనపు కలెక్టర్ బి. ఎస్. లత

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఫిబ్రవరి 28 :**

ఆర్థిక క్రమశిక్షణతో కూడిన పొదుపే భవిష్యత్తుకు భరోసా అని జాగు జిల్లా అదనపు కలెక్టర్ బి. ఎస్. లత అన్నారు. రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియా ఫిబ్రవరి 24 నుంచి 28 వరకు దేశవ్యాప్తంగా ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం జిల్లా లీడ్ బ్యాంక్ కార్యాలయం ఆధ్వర్యంలో కలెక్టరేట్ మీటింగ్ హాలులో ఏర్పాటు చేసిన వారోత్సవాల ముగింపు కార్యక్రమానికి అడిషనల్ కలెక్టర్ బి. ఎస్. లత ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరికీ తమ ఆదాయ వ్యయాలపై అవగాహన కలిగి ఉండాలని, ఎదుటి వారిని చూసి ఆడంబరాలకు పోయి తమ ఆర్థిక స్థోమతకు, ఆదాయానికి మించి ఖర్చులు చేస్తున్నారని తద్వారా వాటి కోసం అప్పులు చేస్తూ అప్పుల ఊబిలో కూరుకుపోయి సతమతమవుతున్నారని, కొన్ని కొన్ని సందర్భాల్లో ఆర్థిక సమస్యలు ఆత్మహత్యలకు కూడా5దారి తీస్తున్నాయని ఆమె చెప్పారు. కాబట్టి ప్రతి వ్యక్తి తమ కుటుంబ బడ్జెట్ రూపకల్పన చేసుకోవాలన్నారు. తద్వారా తాము చేసే ఖర్చులు తగ్గించి పొదుపు చేయడానికి దోహదపడుతుందని ఆమె సూచించారు. జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ రామ్ కుమార్ మాట్లాడుతూ ప్రతి వ్యక్తికి సంపాదన ముఖ్యమే కానీ ఎంత సంపాదిస్తున్నమన్నది ముఖ్యం కాదని ఎలా ఖర్చు చేస్తున్నామన్నదే ప్రధానమని, దాని పైనే మన వ్యక్తిగత ఆర్థికాభివృద్ధి ఆధారపడి ఉంటుందన్నారు.పొదుపు చేయడానికి బ్యాంకులు, పోస్టాఫీసులు, ప్రభుత్వ రంగ సంస్థలను మాత్రమే ఎంచుకోవాలని అప్పుడే మీ పొదుపు డబ్బులకు సరైన భద్రత, భరోసా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారిణి సత్తమ్మ, బిసి సంక్షేమ అధికారిణి సునీత, జిల్లా ఎఫ్ఎల్సీ కోట మధుసూదన్, వివిధ శాఖల మహిళా ఉద్యోగులు సిబ్బంది పాల్గొన్నారు.

# వైభవంగా శోభయాత్ర



**చురకలు విలేకరి, మెట్ పల్లి, ఫిబ్రవరి 28 :** మెట్ పల్లి పట్టణంలోని విశ్వబ్రహ్మణ సంఘం ఆధ్వర్యంలో శ్రీగోవిందమాంబ సమేత శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి శోభయాత్ర పట్టణంలో వైభవంగా నిర్వహించారు. శుక్రవారం పట్టణంలోని శ్రీవీరబ్రహ్మేంద్రస్వామి ఆలయం నుండి పోలేరమ్మ ఆలయం వరకు మహిళలు బోనాలతో శోభయాత్రలో పాల్గొన్నారు. అనంతరం పోలేరమ్మ ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటి సభ్యులు దురిశెట్టి నటరాజ్, ఇందూరి గిరిధర్, మహేష్. తిరుమల చారి, ప్రవీణ్,నాగరాజు, రాంప్రసాద్, స్వర్ణకార సంఘ రాష్ట్ర నాయకులు ఇల్లందుల కృష్ణమాచారి, మారుతి, మురళి, శ్రీధర్, మహేందర్, ఏలేశ్వరం, నర్సయ్య, ఆనంద్, భూమేశ్వర్, శేఖర్, హరికృష్ణ, దశరథం, వెంకటేష్ పాల్గొన్నారు.

# సూర్యోదయలో సైన్స్ ఫెయిర్




**చురకలు విలేకరి, మెట్ పల్లి, ఫిబ్రవరి 28 :** మెట్ పల్లి పట్టణంలోని సూర్యదోయ స్కూల్లో శుక్రవారం జాతీయ సైన్స్ డే సందర్భంగా సైన్స్ ఫెయిర్ను నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు తయారు చేసిన ప్రదర్శనలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ దొంతుల రాజ్కుమార్, డైరెక్టర్ చెర్లపల్లి రాజేశ్వర్ గౌడ్, ప్రిన్సిపల్ విజయకుమారి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.